S. దానియేల్ సంపత్ కుమార్
డోర్ నెం: 147, తిరునిలై కాలని,
విచూర్ పోస్ట్, చెన్నై-600103




*for books contact :*

**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No :* 99419 74213 , 96001 71260

**Telugu**

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

# జీవ గ్రంథము
# (The Book of Life)

పలుకబడిన మాటయే మూలవిత్తనం

కాని ఈ ఎత్తబడుట కేవలము పిలుచు హాజరు పట్టియే కాదు. రెండవ పునరుత్థాన మందు ఆ గొప్ప ధవళ సింహాసనమందు వారి పేర్లు తండ్రి యెదట, దేవదూతల యెదుట ఒప్పుకొనబడునని నేను చెప్పినట్లు మీలో అనేకులకు తెలియును. మానవ చెవికి ఇంపైన శబ్దము అతని పేరు మాత్రమే. ఏ విధముగా ప్రజలు తమ పేర్లను అందరి ఎదుట ఉంచుటకు ఇష్టపడుదురో ఎరుగుదురు. ఏ విధముగా వారు జయ ధ్వనిని ప్రేమింతురో ఎరిగియున్నారు. ఈ భూలోక స్వరము కన్నను దేవునియొక్క స్వరము నీ పేరును పిలిచినపుడు అది ఎంతో మాధుర్యముగా చెవులకు వినిపించును. నీ పేరు జీవ గ్రంథమందువున్న యెడల అందులో అది నిలచియున్న యెడల పరిశుద్ధ దూతల యెదుట అది బయలు పరచబడును. అది ఎంత గొప్ప దినము! యేసు ఈలాగు పలుకును ''తండ్రీ, వారు భూమి మీద యాత్రికులుగా ఉండిన దినమున నా నామమును మనుష్యుల ఎదుట ఒప్పుకొనిరి. ఇప్పుడు నేను వారి పేర్లను నీ యెదుటను పరలోకపు దూతల యెదటను ఒప్పుకొందును.''

''ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక.'' మరొకసారి ఆత్మ మాట్లాడుచుండగా ఆత్మ మరొక కాలములో వ్రాసియుంచిన దానిని పరిశీలించాము. ఆ వ్రాత ప్రతి నిజమైనదని మనము కనుగొన్నాము. మరొక కాలము గతించిపోయి అదెట్లు నెరవేరునని ఆయన చెప్పియున్నారో అది ఖచ్చితముగా అట్లే నెరవేరియున్నది. మనకది ఎంతో ఆదరణ కలిగించునదిగా ఉన్నది, మనము చివరి దినమున వధువులోనున్నామని నమ్ముచున్నాము. అది మన హృదయాలకెంతో సంతోషము కలుగజేయు చున్నది. ఆయన సత్యవంతుడని ఆయున తన ప్రతి వాగ్దానమును నెరవేర్చునని నమ్ముచున్నాము. సార్డీస్ సంఘములో ఉన్న వారికి ఆయన నమ్మకస్థుడై యున్నాడు. అదే విధముగా మన కాలమునకు ఆయన నమ్మకముగా యున్నట్లుగానే. వారు ఆయన కృప వలన, శక్తి వలన, అంగీకరించబడి, ఆయనచే మెచ్చుకొనబడినయెడల మనలను కూడా ఆ విధముగానే చేయును. అందువలన మనము సంపూర్ణతకు వెళ్లుదము. ప్రభువును మధ్యాకాశమందు కలసికొని, ఆయనతో నిత్యము ఉందుము.

# జీవ గ్రంథము

## (The Book of Life)

ప్రకటన 3.5, ''జయించు వాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవ గ్రంథములో నుండి అతనిపేరెంత మాత్రమును తుడుపు పెట్టక, నా తండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పు కొందును.''

**''జయించు వాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును.''** ఇది నిజమునకు నాల్గవ వచనమును మరల చెప్పుటయై యున్నది, అక్కడ కొంత మంది తమ వస్త్రములను వారు అపవిత్రపరచుకొనలేదని వివరించబడి యున్నది. చాలా సంవత్సరముల క్రితము మనము ఒక సామెతను చెప్పుకొనెడివారము. దానిని ఈ వచనము ద్వారా నిస్సందేహముగా తీసికొనియుందురని చెప్పవచ్చును. ఆ నానుడి (సామెత) ఏమనగా ''నీ వస్త్రములను శుభ్రముగా ఉంచుకో.'' దాని యొక్క భావమేనగా; ప్రశ్నార్థకరమైన (సందేహమైన) కార్యములలో జోక్యము చేసు కొనవద్దు, ఇతరులు వాటిల్లో తలదూర్చియుందురు మరియు నీవుకూడా ఉద్రేకము వలన వాటిల్లో జోక్యము చేసుకొనవచ్చు లేదా కొంతమంది నిన్ను జోక్యము చేసుకొనేలా ప్రయత్నించవచ్చు; కాని వాటిన్నింటి నుండి దూరముగా వుండి ఒక స్పష్టమైన చుక్కాని ద్వారా గమనమును చేరుకోవలెను. ఈ సలహాను పాటించిన వారికి దేవుడు బహుమాన మియ్యనై యున్నాడు. ఆయన తెల్లని వస్త్రము ధరించినట్లే వారును తెల్లని వస్త్రము ధరించుకొందురు. పేతురు, యాకోబు, మరియు యోహాను, ఆయనను రూపాంతరపు కొండపై చూచినపుడు

ఆయన వస్త్రములు తెల్లని వెలుగువలె ప్రకాశించుచుండినవి. ఆ విధముగానే పరిశుద్ధులు వస్త్రములు ధరించుదురు. వారి వస్త్రములు అధిక తెల్లదనముతో ప్రకాశించును.

మనము చివరి కాలములో జీవించుచున్నామని మీకు తెలియును. ఈ కాలమునందే సంఘములన్నియు ఏకమగును. ఇప్పుడు వారు లోక రాజకీయమును నడుపునట్లే, త్వరలో వారు లోక ఆర్థికమును తమ అధీనములో ఉంచుకొందురు, అప్పుడు, మీరు ఆ ప్రపంచ సంఘ సమాఖ్యకు చెందిన వారు కానియెడల, మీరు కొనుటకుగాని, లేదా అమ్ముటకుగాని వీలుపడదు. మీకున్నదంతయు పోగొట్టుకుందురు. దేవుని పట్ల నమ్మకముగాయుండు వారు మరియు ఈ ''లోక క్రమము'' యొక్క మురికిని అంటుకోన్వికుండా, సంఘ క్రమములను శారీరకముగా ఆచరించకుండా వారి వస్త్రములను వారు శుభ్రముగా ఉంచుకొనెదరు. వారిని లోబరచుకొనుటకు గొప్ప శోధనలకు వారు గురి చేయుదురు. బోధకులు దేవునికి సేవ చేయుచున్నామనుచు, సాకులు చెప్పుచు అంత్య క్రీస్తు వ్యుగముయొక్క విధానములోని కట్టుదిట్టములకు లోబడి యుందురు. వారు ఆ గురు పీఠాధిపతియొక్క ముఖస్తుతులతో తియ్యటి మాటలలలో పడిపోవుదురు. మరియు ప్రజలు ఈ అబద్ధపు కాపరులను వెంటాడుచు కసాయి స్థలమునకు నేరుగా వెళ్లుదురు. అయితే తీర్పులో వారందరు దిగంబరులుగా కనబడుదురు. వారికి ఆ తెల్లటి వస్త్రములు ఇవ్వబడవు, లేక వారు ఆయనతో నడువరు. ఈ లోకమనే మలినము (మరకలు) గల వస్త్రములను ధరించుకొని మీరు ఆయనతో నడవజాలరు, ఇక్కడ అపవాదితో చేతులు కలిపి మరియు దేవునితో ఉండుగలమని (సంచరించగలమని) మనము ఎదురుచూచు చున్నాము. దేవునితో నడచుటకు, ఆయన శబ్దము వినుటకు ఇదియే మేల్కొను సమయము. ''నా జనులారా ఆమె (మత సంస్థలలో) నుండి బయటకు రండి, ఆమె (దాని) యొక్క పాపములలో పాలివారు కాకుండునట్లుగాను, ఆమె (దాని) యొక్క తెగుళ్ళను పొందుకోకండి.'' ఆమేన్. దేవుడు మాట్లాడు చున్నాడు. ఆ తెగుళ్లనుండి తప్పించుకొనునట్లు, ఈ లోకపు మతములనుండి



అవును **అందరు** అక్కడుందురు. అన్ని గ్రంథములు తెరువబడును. వారివారి క్రియల చొప్పున అందరికి అంత్య తీర్పు జరుగును. నిజమునకు కోత ముగించి పోయినది. ఒకప్పుడు తెరువబడి యుండిన గ్రంథములు మూసివేయబడినవి.

ఈ సమయమునకు ఈ అంశమును ముగించుచుండగా ప్రారంభములో చెప్పబడిన దానిలో నేను చెప్పినదేమనగా దేవునిచే పలుకబడిన ఏ ఒక్క లేఖనము కూడా ప్రస్తుతము ఆ పేర్ల జాబితాను సమకూర్చడము లేదు. అది వాస్తవము. అయినను భవిష్యత్తులో సమకూర్చుటను గుర్తించుచు ఒక లేఖనమున్నది. అది 87వ కీర్తన. సీయోనులో జన్మించిన వారి పేర్లను వ్రాయు ప్రభువును గురించి ఈ కీర్తన మాట్లాడుచున్నది. యుగయుగముల అంతము వరకు లేదా సీయోనుతో వ్యవహరించు సమయము వరుకు దేవుడు ఎదురు చూడవలెనని చూపించు సందర్భము ఎక్కడునూ లేదు. అందురు సీయోనులో జన్మించునట్లుగా ఆయన వేచి చూడడు. మరల ఇందులో ఆయనయొక్క పూర్వ జ్ఞానము కనబడుచున్నది. నిశ్చయముగా ఆ సంఖ్యలో చేరిన వారిని దేవుడెరిగి యున్నాడు. అయితే అది ఏమి? అది మార్చబడిన జాబితాగా దేవుడు ఆ క్రొత్త పేర్లను ఉంచుతూ, రెండవ పునరుత్థానము తరువాత సీయోనుతో దానిని సంబంధ పరచునా? నిశ్చయముగా అది అలాగే ఉన్నది.

''అతని పేరును నా తండ్రి యెదుటను దేవదూతల యెదుటను ఒప్పు కొందును.'' పరలోకమందు హాజరు (పేర్ల జాబితా) పిలుచుటయా? ''ఒక మనిషి మరణించిన యెడల అతడు మరలా జీవించునా? (పరలోకములో పేర్ల జాబితా పిలువబడు చున్నది). నా దినములన్నిటను నేను వేచియుంటిని, నాలో మార్పు వచ్చువరకు వేచియుంటిని, నీవు పిలచినప్పుడు నేను జవాబిచ్చెదను. నా చేతి పనులపై నీవు వాంఛ గలిగియున్నావు.'' ఆ గొప్ప కాపరి పేరు పెట్టి తన గొఱ్ఱెలను పిలచుచున్నాడు. సృష్టించు దేవుని స్వరము ధూళిలో నుండి వారిని పిలచు చున్నది. లేదా వారు నిద్రించనట్లే వారి అణువులను మార్చుచున్నది. అదియే ఎత్తబడుట (Rapture) అది గొర్రెపిల్లకును మరియు ఆయన యొక్క పెండ్లి కుమార్తెకు జరుగు గొప్ప పెండ్లి విందైయున్నది.

బడినవారు కారు. మరియు రెండవ పునరుత్థానములో యుండిన నీతిమంతులవలె కూడా వారు ఎన్నుకొనబడిన వారు కారు. వారిలో ఫలము లేదు. (ఎందుకనగా వారు వాక్యమునకు వెలుపల ఉన్నవారై అందులో నిలచియుండ లేదు.) అందువలన వారికి మరణదండన విధింపబడినది. వారి పేర్లు అలాగే జీవ గ్రంథమందు ఉన్నవి, వారు నిత్యజీవములో ప్రవేశించుదురు. చివరిగా ఫరోలాంటి వారు కలరు, వారి పేరు జీవగ్రంథమందు ఎన్నడును లేదు, వీరు కూడా అగ్ని గుండములో పడవేయ బడుదురు.

ఆ విధముగా మొక్కగా మారిన ఆ గోధుమ గింజ, కోతకు వెళ్లుట సంఘముయొక్క వ్రాతప్రతిగా ఉన్నది. గోధుమ మొక్కంతా విత్తనములను కలిగి యుండదు. గోధుమ చెట్టునంతా కోతకు ఉపయోగించబడదు, ఆ విధముగానే సంఘ స్థితి కూడా ఉన్నది: సంఘమంతయు వధువు కాదు. లేక వానిలో ఉన్నవారందరు నిత్య జీవమును పొందరు. అయితే దానిలో ఒక **భాగము** కొట్లులో చేర్చబడును. మరియు **ఒక భాగము** రెండవ పునరుత్థానమందు నిత్య జీవములో ప్రవేశించును. **మిగిలిన భాగము** పొట్టుగా ఎంచబడి అగ్ని గుండములో కాల్చి వేయబడును. యేసు ఇలా చెప్పెను. ''గురుగులను కట్టకట్టి ఆ తరువాత గోధుమలను సమకూర్చుడి.'' దీనినే ఖచ్చితముగా బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసు ఇలా చెప్పారు. ''గోధుమలు కొట్లులోనికి చేర్చబడును. పొట్టు కాల్చివేయబడును.'' సంఘ సమాఖ్య ఉద్యమము ద్వారా ఈ గురుగులనే సంఘములన్నింటిని ఒక్కటిగా చేర్చి కట్టబడును, **మొదటిగా** గురుగులు కట్టలు కట్టబడవలెను. అవి కట్టలుగా కట్టబడినపుడు వాటి అంతము అగ్ని, అయినా గాని అవి కాల్చబడవు, ఆ తరువాత అవి ఆ దినము కొరకై భద్రపరచబడి యున్నవి. అది వెయ్యేళ్ళ కాలాంతమందు జరుగును. లేదా రెండవ పునరుత్థానమందు అది జరుగును. ఆ విధముగానే కట్టలు కట్టుటకును మరియు అంత్య క్రీస్తు బయలు పడుటకు మధ్య **అది** జరుగును. ఆ తరువాత ఒక దినమున దానియేలులో చూచినట్లు **అందరు** కలసి నిలచుట జరుగును. రాజు తన వధువుతో అక్కడ ఉండును. వారియెదుట తీర్పు తీర్చబడుటకై వేల సమూహాములు నిలచును.



తప్పించుకొనుడి. ఈ లోకముతో నడచుట మానుకొని, మారుమనస్సును పొంది, గొఱ్ఱెపిల్ల రక్తముద్వారా మీ వస్త్రములను తెలుపు చేసికొనుడి. కాని ఇప్పుడే దానిని చేయుడి, రేపన్నది చాలా ఆలస్యమైపోవచ్చు.

''జయించు వానిని జీవ గ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టక.'' మరొకసారి మనము వాక్యములోని అతి క్లిష్టమైన భాగమునకు వచ్చియున్నాము. ఈ వచనము ప్రత్యేకముగా ఆర్మేనియనులకును, కాల్వినిస్టులకును సంబంధించినదై వారి ఉద్దేశములకు అనుగుణముగా ఉన్నది. యోహాను 6:37 - 44 వరకుయున్న ఈ వచనము భాగము. ''తండ్రి నాకు అనుగ్రహించు వారందరును నాయొద్దకు వచ్చు వానిని నేనెంత మాత్రమును బయటికి త్రోసి వేయను. నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితిని. ఆయన నాకు అనుగ్రహించిన దానియంతటిలో నేనేమియు పోగొట్టుకొనక, అంత్య దినమున దాని లేపుటయే నన్ను పంపిన వాని చిత్తమైయున్నది. కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్య దినమున నేను వానిని లేపుదును. కాబట్టి నేను పరలోకమునుండి దిగివచ్చిన ఆహారమని ఆయన చెప్పినందున యూదులు ఆయనను గూర్చి సణుగు కొనుచు - ఈయన యోసేపు కుమారుడైన యేసు కాడా? ఈయన తల్లి దండ్రులను మనమెరుగుదుము గదా? నేను పరలోకమునుండి దిగివచ్చి యున్నానని ఈయన ఏలాగు చెప్పుచున్నాడనిరి. అందుకు యేసు - మీలో మీరు సణుగు కొనకుడి; నన్ను పంపిన తండ్రి వానిని అకర్షించితేనేగాని యెవడును నాయొద్దకు రాలేడు; అంత్య దినమున నేను వానిని లేపుదును.'' దేవునికి ఒక సార్వభౌమాధికారము లేదు. కాని ప్రతీ వ్యక్తి ఆయనయొక్క మంచి వరములను, మరియు నిత్య జీవమును పొందుకొని దానిద్వారా వారు ఏమి చేయుచున్నారనే దానిని వారి వెనుకవుండి చూచుటయే దేవుని యొక్క వాంఛయు, చిత్తమై యున్నదని ఆర్మీయులు అనుకొనుచున్నారు.

అయితే కాల్వినిస్టులు, దానిని ఆ విధముగా చూడరు. వారు ఈ వాక్యమును, బాధపడు వారికిని, భారము మోయు పరిశుద్ధులకు ఒక బలమైన ఓదార్పు వచనముగా చూచెదరు. కాలములు ఎంత చెడ్డవైయుండినను, శ్రమలు ఎంత భయంకరమైనవైనను, ఆ వచనముద్వారా ఓదార్పును చూచెదరు. ఎందుకనగా జయించు వాడు ఒక్కడే. ''ఎవరు యేసే క్రీస్తు అని విశ్వసించుదురో.'' అతని పేరు ఆ పుస్తకమునుండి తీసివేయబడదని వారందురు. ఈ 'జీవగ్రంథము'ను కొందరేమో ''గొఱ్ఱపిల్లయొక్క జీవగ్రంథము'' కాదని కూడా అందురు. కాని మామూలుగానే, ఎప్పుడైతే ఒక వ్యక్తి ఒక వచనమును లోతుగా చూచునో, అతనికి లోతుగా తెలిసికొనెడు జ్ఞానము కలుగును.

దేవునియొక్క పదిలపరచు గ్రంథమునుండి ఒకరి పేరును తీసివేయుట అనేమాటను గ్రహించుటకు, ఒక ప్రత్యేక పఠనము కావలసియున్నది. ఇప్పటి వరకు అనేకులైన విద్యార్థులు కేవలము ఏదో ఒక తీర్మానమునకు వచ్చియున్నారు. అదేమనగా, తిరిగి జన్మించిన వారి పేర్లను దేవుడు ఆ గొఱ్ఱెపిల్ల జీవ గ్రంథమందు వారు క్రొత్తగా జన్మించినప్పుడు మాత్రమే వ్రాయుచున్నాడు అని వారు తలంచెదరు, ఒకవేళ ఏ కారణము చేతనైనాగాని ఆ పేరును తొలిగించినట్లయితే ఆ పేరు అక్కడ వ్రాయక ముందు మామూలుగా ఎట్లు ఖాళీగా యుండెనో అట్లే అచ్చట యుండునని వారందురు. ఇది నిజమునకు నూటికి నూరుపాళ్లు వాక్యము బోధించు సత్యమునకు వ్యతిరేకముగా ఉన్నది.

దేవుడు ఆ పేర్ల జాబితాను ఇప్పుడు పుస్తకములో తత్క్షణమే సంగ్రహించు (వ్రాయుచున్నట్లుగా) చున్నట్లుగా ఇచ్చట ఏ ఒక్క వాక్యము బోధించుట లేదని ఈ అధ్యాయమును మనము ప్రారంభించుటకు ముందే మనము ఎరిగి యున్నాము. ఇదంతయు జగత్తుకు పునాదులు వేయుటకు ముందే ముగించి పోయినది, త్వరలో మనము దానిని గుర్తించెదము. అంతేకాకుండా, రెండు గుంపుల ప్రజలతో మనలను మనము చొప్పించుకొనే (ఇరుకించుకొనే) ఇది ఒక సాధారణమైన ప్రశ్న కాదు, ఆ ఇద్దరితో (రెండు గుంపుల ప్రజలతో) ఎవరికైనా



ఈనాడు అదే విధమగు హక్కును సంఘమందు మనము కలిగి యున్నాము. జీవ గ్రంథమునుండి పేర్లు కొట్టివేయబడును. అయితే ఏ పేరును నిత్య జీవగ్రంథమునుండి కొట్టివేయబడదు. ఎందుకనగా జీవగ్రంథములోనే అది మరొక వ్రాతప్రతిగా ఉన్నది. ఇదియే ఆ గ్రంథము : దేవుడు మనకు నిత్యజీవ మిచ్చాడు. ఆ జీవము ఆయన కుమారునిలో ఉన్నది. కుమారుని గలవాడు (నిత్య జీవము) జీవము గలవాడు. కుమారుడు లేని వాడు నిత్యజీవము లేనివాడు. నిత్య జీవము, ఆ జీవము కలిగియున్న వారందరూ ఆయనలో జగత్తు పునాదికి ముందే యున్నారు. **(జగత్తుకు పునాది వేయబడక ముందే వారాయనలో ఏర్పరచు కొనబడిరి)** ఆ గొప్ప రాజసంతానమైన యేసుక్రీస్తు (భూమిలో) నాటబడి (ఆయన మరణించుట ద్వారా) ఆయనలో ఉండిన ఆ జీవము గోధుమ మొక్క ద్వారా పైకి వచ్చి ఫలించి అనేకములైన గోధుమ గింజలుగా అదే జీవమును కలిగిన వారిని తెచ్చుచున్నది. అది ఆ మూల విత్తనమువలె వుండును ఎందుకనగా ఆత్మ ద్వారా వారు ఆ నిజ జీవమును పొందియున్నారు.

క్రమముగా విమోచింపబడిన వధువు యొక్క 'సభ్యత్వపు పేర్లను' పుస్తకములోనుండి ఎందుకు (మూల యజమానుని ద్వారా కొనబడినది. ఆదాములో హవ్వయున్నట్లుగానే ఆమె ఆయనలో యున్నది). తుడిచివేయబడదో మనము చూడగలము. ఆమె ఆయనలో భాగమైయున్నది. ఆమె సింహాసన మందున్నది. ఆమె తీర్పు తీర్చబడదు. వధువులోవున్న ప్రతి ఒక్కరు ఆయనలోని సభ్యులుగా యున్నారు మరియు ఆయన వారెవ్వరిని పోగొట్టుకొనడు. కాని జీవ గ్రంథములోయున్న ''వారందరూ'' అలాగుందరని దీని భావము కాదు. వారిలో యూదా (ఇస్కరి యోతు)లాంటి వారు కూడ ఉన్నారు. వారికి ఒక భాగము గ్రంథమందున్నది కాని వారి పేర్లు తొలగించబడినవి. చివరి దినములో వచ్చు వారిని మనము చూడవచ్చు, వారు అద్భుతమగు కార్యములను చేసిన తరువాత కూడా వారిని ఎన్నటికిని ఎరుగనని యేసు చెప్పెను. దానికర్థము వారు అయనకు తెలియదని కాదు. ఆయనకు పూర్వ జ్ఞానము వుండుటచే అది ఆయనకు తెలియును, కాని వారు పెండ్లి కుమార్తెవలె ముందుగా ఎన్నుకొన

విధముగానే క్రీస్తుయొక్క జీవమును కొనిపోవుటకు ఒక సంఘము కావలసి యున్నది. అది చిగురువలెను, ఆ తరువాత మొక్కవలెను, వెన్నువలెను, కాయవలెను (విత్తనముపై పొట్టుతో కూడినది) ఇవన్నియు ఆ విత్తనమును పైకి తెచ్చునవిగా (Carriers) ఉన్నవి. అయినను ఇవన్నియు ఆ విత్తనము కానేరవు, అటువలె సంఘము కూడా కాలములద్వారా నిజ విత్తనమును తెచ్చునదిగా ఉన్నదే గాని అది స్వయముగా విత్తనము కానేరదు. అందువలనే ఈ జీవగ్రంథము, ఒక పరిపూర్ణ గోధుమ మొక్కవలెనున్నదని చెప్పగలము.

మరలా దానిని గురించి చూచెదము. ఇక్కడ నాటబడిన ఆ నిజ విత్తన మున్నది. అది చిగురించి, ఆకులను ఉత్పత్తి చేసినది. అది ఆ గోధుమ గింజ కాదు. అది కాండమును ఉత్పత్తి చేసినది. అదియు గోధుమ కాదు. ఇక్కడ పాల వెన్ను వచ్చుచున్నది. దానిలోనే గోధుమ ఏర్పడును. అయినను అది గోధుమ కాదు. ఆ తరువాత అది ముదిరి వాలిపోవును. **గోధుమ మొక్కలోని ఆ భాగము మాత్రమే నిత్య జీవపు గోధుమ గింజగా మారుచున్నది.** ఎందుకు పూర్తి మొక్క గోధుమ గింజగా వచ్చుట లేదు? ఎందుకనగా అంతవరకు అది సృష్టించబడినది. ఆ మొక్కలో ఒక భాగము మాత్రము గింజగా మారుచున్నది. ఎందుకనగా ఆ భాగములో మాత్రమే గోధుమయొక్క జీవ భాగముగుచున్నది.

ఐగుప్తును విడిచిపెట్టిన ఇశ్రాయేలీయులలో ఆ మాదిరిని పరిపూర్ణముగా చూడగలము. వారు బలము గలిగి 20 లక్షల మంది వెలుపలకు వచ్చారు. అందరు ఆ బలి రక్తము క్రింద తప్పించుకున్నవారు. ఆ ఎర్ర సముద్రములో **అందరు** బాప్తిస్మము పొందారు. **అందరు** నీటి నుండి వెలుపలకు వచ్చి పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షతను ఆశీర్వాదములను పొంది సంతోషించారు. దేవదూతల ఆహారమును **అందరు** భుజించారు. వారిని వెంబడించిన బండలోనిది **అందరు** త్రాగారు. అయినను కొద్ది మంది మాత్రము వాహకులుగా యుండి, కానాను దేశములోనికి వెళ్ళు పిల్లలను వారు కనిరి. కొద్దిమంది పేర్లు తప్ప మిగిలిన వారి పేర్లనియు జీవ గ్రంథములోనుండి తుడిచి వేయబడెను.



నిత్యజీవమును పొందుకొను అవకాశము కలదు, ఇచ్చట ఒక గుంపు దానిని అంగీకరించినందువలన వారి పేర్లు ఆ పుస్తకములో చోటుచేసుకొనెననియు ఇంకొకరేమో దానిని నిరాకరించినందువలన వారి పేర్లు ఆ పుస్తకములో చోటుచేసు కోలేదని (వ్రాయబడలేదని)యు అనే మీ తలంపు తప్పయ్యెయున్నది. వాస్తవానికి అసలు మరలా జన్మించకనే నిత్యజీవమునకు వెళ్ళు గుంపును మేము వాక్యము ద్వారా చూపించెదము. ఇది వినుటకు ఆశ్చర్యమైనను, అది నిశ్చయముగా సత్యమై యున్నది. ఇచ్చట మేము వేరే గుంపు ప్రజలను కూడా చూపించెదము, వారి పేర్లు జగత్తుకు పునాది వేయబడక ముందే ఆ గ్రంథములో వ్రాయబడియున్నవి, **ఏ పరిస్థితులచేతనైనను వారు పేర్లు తొలగించబడవు, అయితే వేరొక గుంపును కూడా చూపించెదను వారియొక్క పేర్లు జగత్తుకు పునాది వేయబడక ముందే ఆ పుస్తకములోయున్నను వారి పేర్లు తొలగించబడును.**

''గొర్రెపిల్లయొక్క గ్రంథము'' అనే పుస్తకము మరియు ''జీవ గ్రంథము'' అనే పుస్తకము ఒకే పుస్తకము కాదని వాదించువారికి ఆధార మేమియు మొదటి నుండియే లేదు. జీవగ్రంథము గొర్రెపిల్లయొక్క జీవ గ్రంథమని పిలువవచ్చును, లేదా క్రీస్తు యొక్క జీవగ్రంథమని లేదా నీయొక్క గ్రంథమని మరియు జీవించుచున్న వారి జీవగ్రంథమనియు పిలువవచ్చును. పేర్లు మాత్రము దానిలో లిఖితమైయున్నవి. అది ప్రకటన 13:8లో. ''భూనివాసు లందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింప బడియున్న గొర్రెపిల్లయొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు.'' ప్రకటన 17:8, ''నీవు చూచిన ఆ మృగము ఉండెను గాని ఇప్పుడు లేదు; అయితే అది అగాధ జలములోనుండి పైకి వచ్చుటకును; నాశనమునకు పోవుటకును సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో జగదుత్పత్తి మొదలు కొని జీవ గ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు ఆ మృగముండెను గాని ఇప్పుడు లేదు. అయితే ముందుకు వచ్చుచున్న సంగతి తెలిసికొని ఆశ్చర్య పడుదురు.'' ప్రకటన 20:12-15. ''మరియు గొప్ప వారేమి కొద్ది వారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని.

అప్పుడు గ్రంథములు విప్పబడెను; ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పుపొందిరి. సముద్రము తన లోనున్న మృతులను అప్పగించెను. మరణమును, పాతాళ లోకమును, వాటి వశమునన్న మృతులనప్పగించెను. వారిలో ప్రతివాడు తన క్రియలచొప్పున తీర్పుపొందెను. మరణమును, మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయ బడెను. ఈ అగ్ని గుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడును.'' అచ్చట ఇతర గ్రంథమును ప్రస్తావించినప్పటికిని, అచ్చట ఎల్లప్పుడును ఒక్క గ్రంథమందే ఆ పేర్లను ఉదాహరించబడుటను మీరు దీనిద్వారా చూడ వచ్చును. ప్రకటన గ్రంథములో ఇది 'గొఱ్ఱెపిల్ల యొక్క జీవ గ్రంథముగా' లేక, 'జీవ గ్రంథముగా' పిలువబడినది.

ఇప్పుడు ఈ గ్రంథము ఎక్కడ ఉంచబడియున్నది? లూకా 10:17-24, ''ఆ డెబ్బది మంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి - ప్రభువా, దయ్యములు కూడా నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా, ఆయన - సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితిని. ఇదిగో పాములను, తేళ్లను త్రొక్కుటకును, శత్రువుల బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించియున్నాను. ఏదియు మీకెంతమాత్రమును హాని చేయదు. అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేర్లు పరలోకమందు వ్రాయబడియున్నవని సంతోషించుడని వారితో చెప్పెను. ఆ గడియలోనే యేసు పరిశుద్ధాత్మయందు బహుశా ఆనందించి - తండ్రీ, ఆకాశమునకును, భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును, వివేకులకును ఈ సంగతులు మరుగుచేసి పసి బాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించు చున్నాను. అవును తండ్రీ, అలాగు చేయుట నీ దృష్టికి అనుకూలమాయెను. సమస్తమును నా తండ్రీ చేత నాకు అప్పగింపబడియున్నది. కుమారుడెవడో, తండ్రి తప్ప మరెవరును ఎరుగడు. తండ్రి ఎవడో, కుమారుడును కుమారుడెవనికి ఆయనను బయలుపరచనుద్దేశించునో వాడును తప్ప, మరెవడును ఎరుగడని



కొనెదరు. పునరుత్థానమునందు ఆ రాజ బీజము (రాజ సంతానము) అనేకములైన రాజ బీజములను (రాజ సంతానములను) చూచును. అవి ఆయనను పోలినవై చివరకు ఆయనవలె ఉండును. యోహాను చెప్పినట్లు, ''మనము ఆయనను పోలియుందుము.'' దానినే బాప్తిస్మమిచ్చు యోహాను సూచించు నప్పుడు, యేసు గోధుమలను తన కొట్టులో చేర్చుచున్నాడని చెప్పెను. ఎవరైతే ఎన్నుకొనబడిరో వారు విమోచింపబడి నిత్య జీవములోనికి ప్రవేశించుటయే ఆ పునరుత్థానమగును.

ఇప్పుడు ఈ గోధుమ మొక్క యొక్క వివరమును దాని చివరలో అనేకములైన నిజ విత్తనములను అది ఉత్పత్తిచేయు విధానమే **''జీవ గ్రంథముగా ఉన్నది.''** దానిని నేను మరలా చెప్పెదను. చరిత్ర లేక దానిని గురించి వ్రాయ బడినదేమనగా, ఆ గోధుమయొక్క **నిత్య జీవమును గురించి వ్రాయబడిన** జీవగ్రంథము యొక్క భాగమైన జీవగ్రంథముగా ఉన్నది. (జీవ గ్రంథములోని ఒక భాగము). గోధుమ మొక్కను జాగ్రత్తగా పరీక్షించుట ద్వారా ఇది ఒప్పుకొనబడు చున్నది. ఒక గింజ మాత్రమే విత్తబడుచున్నది. అంతట ఒక మొలక కనబడు చున్నది గాని ఇది గోధుమ కాదు. అటుతరువాత. అది కాండముగా ఎదుగు చున్నది. ఇది కూడ గోధుమ గింజ కాదు. అయితే జీవము అక్కడ ఉన్నది గాని గోధుమ గింజ అక్కడ లేదు. ఆ కాండములోనుండి చివరకు వెన్ను మొలచు చున్నది. ఇంకను అది గోధుమ మొక్కగా ఉన్నదే గాని గోధుమ గింజ కాదు. అటు తరువాత పుప్పొడి రేణువులు ఫలదీకరణము చెందును, పొట్టు ఎదుగుట మనము చూచెదము, అది గింజవలె బలముగా కనబడును, కాని అది గింజ కాదు, ఆ తరువాత పొట్టులో గింజ రూపొందును, అపుడది దానియొక్క నిజ రూపమును అది పొందును. ఇప్పుడు పక్వము చెందినపుడు గోధుమలు కోయబడు. చున్నవి.

యేసు క్రీస్తు మరణించెను. ఆయన తన జీవము నిచ్చెను. ఆ జీవము సంఘములోనికి రావలసియున్నది. ఆ జీవమును సంఘమునకు అనుగ్రహించుటచే పునరుత్థానమందు అనేక కుమారులు ఆయనవలె మహిమను కలిగియుందురు. అయితే ఆ గోధుమ గింజ కాండముద్వారా అనేక గోధుమలను తెచ్చుచున్నది, ఆ

యొక్క జీవగ్రంథమందు ఒక భాగములో ఎవరి పేర్లు ఉంచుటకు ఆ విధముగా రూపొందించెనో వారి పేర్లు కొట్టివేయబడవు. ఎందుకనగా వారు ఆయన వధువు యొక్క పేర్లుగా ఉన్నవారు. అప్పుడు మనము దానిని అంగీకరించవలసి యున్నది. కొందరి పేర్లు వ్రాయబడలేదనిన, దానిని కూడ మనము అంగీకరించవలసి యున్నాము. మరి కొందరు దవళ సింహాసనపు తీర్పు తరువాత నిత్య జీవములో ప్రవేశించుదురనిన దానిని మనము అంగీకరించవలసి యున్నది, వారు మంచివారై, దేవునిచే ఎన్నుకొనబడిన ఆయన సహోదరులయందు దయకలిగియున్నందున వారంగీకరించబడిరి. ''**ప్రభువు మనస్సును ఎరిగిన వారెవరు ఆయనతో చెప్పగల వారెవరు?** అంత కంటేను విశ్వాసములో మనము తండ్రి వారమైయుండి ఆయనతో జీవించుట మేలు.

ఈ అంశమును ఇంకనూ విశదముగా గ్రహించుటకు సంఘ కాలముల ద్వారా సంఘము ఏ స్థితిలో ఉండినదో దానిని తెలిసికొనుట యుక్తమైయున్నది. ఇప్పటి వరకు వ్యక్తిగతముగా వారి వారి పేర్లు ఎట్లు తొలగించబడునో ఇంతవరకు మనము చూచాము. ఇప్పుడు వ్యక్తులను కాక, సంఘములో ప్రాతినిధ్యము వహించు చున్న సమూహములను గురించి చూచెదము. ఆ విధముగా చేయుటకు గోధుమ మొక్కను పోల్చుకొనుచు వివిధ కాలములలోవున్న సంఘమును చూచెదము. ఒక గోధుమ గింజ నాటబడి చివరి వరకు వచ్చుచున్నది, ఆ ఒక్క గోధుమ గింజ కొన్ని మార్పులతో అనేక గోధుమ గింజలుగా ఒక నిర్ణయ సమయములో వచ్చుచున్నది. ఆ ఒక్క గింజ మరణించుచున్నది. అయితే ఆ విధముగా మరణించుచు, దానిలోని జీవము మొక్కలోనికి వెళ్లుచున్నది, అది జీవమును మోసికొని వచ్చునదై చివరికి, దాని నిజ స్థితిలో (గోధుమలుగా) అనేకమైనవిగా ఏర్పడుచున్నవి. గొప్ప రాజ విత్తనమైన యేసు మరణించెను. ఎవ్వరితోను సమపరచలేని సాటిలేనివాడై ఆయన సంఘమునకు జీవమైయున్నాడు ఆ ఏడు సంఘ కాలములలో సంఘమునకు మధ్య నిలచి ఆయన తనయొక్క జీవమును సమర్పించెను. తనయొక్క జీవము సంఘములోని జనులలో (శరీరములలో) చొచ్చుకొని (ప్రవేశించి) పునరుత్థాన దినమందు ఆయనయందున్న మహిమలాంటి శరీరములను వారు పొందు



చెప్పెను. అప్పుడాయన తన శిష్యులవైపు తిరిగి - మీరు చూచుచున్న వాటిని చూచు కన్నులు ధన్యములైనవి, అనేకమంది ప్రవక్తలును రాజులుకును, మీరు చూచుచున్నవి చూడగోరి చూడకయు, వినగోరి వినకయు ఉండిరని మీతో చెప్పుచున్నానని ఏకాంతమందు వారితో అనెను.'' అందువలన ఈ జీవగ్రంథము ఖచ్చితముగా పరలోకమందున్నది, మహా ధవళ సింహాసన తీర్పునాడు అది ప్రత్యక్షమగును. ఈ వచనములలో వారి **పేర్లు** పరలోకమందు వ్రాయబడియున్నట్లు చెప్పెను. అవి (వారి పేర్లు) జీవ గ్రంథములో వ్రాయబడియున్నవి, అందువలననే వారి పేర్లు అందులో చోటుచేసుకొనెను. యేసుక్రీస్తు (17వ వచనములో) 70 మంది శిష్యులతో మాట్లాడుచుండెను, కాని అయన పన్నెండుమంది శిష్యులతో (23వ వచనములో) మాట్లాడుచుండెను. యేసుక్రీస్తు నామములో దయ్యములు తమకు లోబడుచున్నవని వీరందరునూ చెప్పి సంతోషించుచుండిరి. ఎందుకనగా అక్కడే పేర్లు వ్రాయుస్థలవున్నది. అప్పుడు క్రీస్తు సెలవిచ్చినదేమనగా - ''దయ్యములు భయపడుచున్నవని సంతోషింపక మీ పేర్లు పరలోకమందు (జీవ గ్రంథమందు) వ్రాయబడియున్నవని సంతోషించుడి.'' ఇక్కడ మీరు గమనించిన యెడల యూదా (ఇస్కరియోతు) కూడా, యేసు నామములో దయ్యములను వెళ్లగొట్టువారిలో ఒకడై యున్నాడు. అయితే అతడే ఒక దయ్యమని మనమెరిగి యున్నాము, అతడు నాశన పుత్రుడుగా ఉన్నాడు. యోహాను 6:70-71. ''అందుకు యేసు - నేను మిమ్మును పండ్రెండు గురిని ఏర్పరచుకొనలేదా? మీలో ఒకడు సాతాను అని వారితో చెప్పెను. సీమోను ఇస్కరియోతు కుమారుడైన యూదా పండ్రెండుమందిలో ఒకడైయుండి ఆయననప్పగించబోవు చుండెను గనుక వానిగూర్చియే ఆయన ఈ మాట చెప్పెను.'' యోహాను 17:12, ''నేను వారియొద్ద ఉండగా నీవు నాకనుగ్రహించిన వారిని నీ నామమందు కాపాడితిని; నేను వారిని భద్రపరచితిని గనుక లేఖనము నెనవేరునట్లు నాశనపుత్రుడు తప్ప వారిలో మరెవరును నశింపలేదు''. యోహాను 13:10-11,18 ''యేసు అతనిని చూచి - స్నానము చేసినవాడు పాదములు తప్ప మరేమియు కడుగుకొననక్కర లేదు. అతడు కేవలము పవిత్రుడాయెను. మీరును పవిత్రులుకాని మీలో అందరు పవిత్రులు కారనెను. తన్ను అప్పగించువానిని యెరిగెను గనుక మీలో అందరు పవిత్రులు కారని ఆయన చెప్పెను.(18వ వచనము) మిమ్మునందరిని గూర్చి నేను

చెప్పలేదు. నేను ఏర్పరచుకొనిన వారిని ఎరుగుదును కాని - నాతో కూడా భోజనము చేయువాడు నాకు విరోధముగా తన మడమ యెత్తెను అను లేఖనము నెరవేరుటకై ఇలాగు జరుగును. ఇప్పుడు భాషకు అర్థమున్న యెడల యూదాను యేసు ఎన్నుకొనెను అని మనము ఒప్పుకొనవలెను (యోహాను 13:18), అయినను అతడు పవిత్రుడు కాడు. (యోహాను 13:10-11) యూదా కూడా తండ్రి ద్వారానే యేసుకు ఇవ్వబడెను. యోహాను 17:12 (ఇక్కడ మనము దీనిని గుర్తించవలెను ''ఏర్పరచుకొనుట'' మరియు ''ఇచ్చుట'' అను వాటిని గూర్చిన వివరణలో మోషే మరియు ఫరో, యాకోబు మరియు ఏశావుకు సమాంతరములుగా ఉన్నారు. ఏశావు మరియు ఫరోలు ఇద్దరూ ముందుగా తెలిసినవారే గాని వారు ఉగ్రత కొరకు ముందుగా నిర్ణయించబడిరి, మోషే మరియు యాకోబుల యొక్క అంతము మహిమకరముగా యుండెను. I పేతురు 2:8-9 చూపించు చున్నదేమనగా వారివురును భ్రష్టులు మరియు ఏర్పరచబడిన వారని చెప్పుచున్నది. కట్టువారు వాక్యమునకవిధేయులై తొట్రిల్లి చున్నారు. దానికే వారు నియమింపబడిరి. అయితే మీరు ఏర్పరచబడిన తరముగా యున్నారు). వారు అవిధేయులైనందున వాక్యమునుండి తొలగిపోయిరి. వారు దాని నిమిత్తమే నియమింపబడిరి. అయితే మీరు ఎన్నుకొనబడిన తరముగా ఉన్నారు. యూదా ఆ పండ్రెండు గురితో లెక్కించబడి, పెంతెకోస్తుకు ముందు వారితో సేవలో పాలు పొందెను. అపొ. కార్య. 1:16-17, ''సహోదరులారా, యేసును పట్టుకొనిన వారికి త్రోవ చూపిన యూదాను గూర్చి పరిశుద్ధాత్మ దావీదు ద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేరవలసి యుండెను. అతడు మనలో ఒకడుగా ఎంచబడిన వాడై యీ పరిచర్యలో పాలుపొందెను.'' యూదా కూడ పండ్రెండు మందిలో ఒకనిగా పాలుపొంది మరియు అటుతర్వాత నశించెను. మిగిలిన పదకొండు మంది పరిచర్యకు ఇతడేమి తీసిపోలేదు. అది ఒక దయ్యపు పరిచర్యగా వారి పరిచర్యలకు మధ్యన చొచ్చుకొని రాలేదు. అపొ. కార్య. 1:25 ''తన చోటికి పోవుటకు యూదా తప్పిపోయి పోగొట్టుకొనిన ఈ పరిచర్యలోను అపొస్తలత్వములోను పాలుపొందుటకు వీరిద్దరిలో నీవు ఏర్పరచుకొనిన వానిని కనబరచుమనిరి.'' యూదా ఒక అపవాది, దేవుడు అనుగ్రహించిన పరిశుద్ధాత్మ



యున్నాము. తాను మృతులకును సజీవులకును ప్రభువైయుండుటకు ఇందు నిమిత్తమే *గదా* **క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను.''** (ఇక్కడ సంబంధమును గూర్చి చెప్పుట లేదు స్వంత దారత్వము (యాజమాన్యమును గూర్చి) అర్థమిచ్చు చున్నది.) ఇది కూడ యోహాను 17:2లో చెప్పబడినది. '' . . . నీవు నీ కుమారుని కిచ్చిన వారందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వ **శరీరములమీదను** ఆయనకు అధికారమిచ్చితివి.''

ఇప్పుడు, మనము దేవుని సర్వ జ్ఞానమును ఆయనకు ఆపాదించినయెడల, ఆయన తన జ్ఞానమందును, నీతియందును పరిపూర్ణముగా ఉన్నాడని మనము అంగీకరించవలసి యున్నది. ఈ విధమైన ఎన్నుకొను విధానము మరియు తృణీకరించటయు దేవునియొక్క జ్ఞానమై సమస్త కాలములలోను బయలుపడు చున్నది. ఎఫెసి 1:3-11లో ఇలా చెప్పబడుచున్నది. ''మన ప్రభువైన యేసు క్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకను గ్రహించెను. ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున యేసు క్రీస్తుద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని, మనము తనయెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటునుబట్టి ఆయన తన దయాసంకల్పము చొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞాన వివేచన కలుగుటకు ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను. ఈ సంకల్పమునుబట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని భూమిమీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలోతాను నిర్ణయించుకొనెను.'' దేవుడు గొఱ్ఱెపిల్ల

విధమైన వ్రాత ప్రతులున్నవనుటలో సందేహము లేదు. అయితే జీవగ్రంథములో (వ్రాత ప్రతి) వ్రాయబడరు. వారి ఉనికి యొక్క కారణము కొద్దిగా ఈ పుస్తకములలో సంబంధించినను, మనము మరొక రెండు లేఖనములను దీనితో చేర్చగలము. సామెతలు 16:4 ''నాశన దినమునకు ఆయన భక్తిహీనులను కలుగజేసెను.'' యోబు 20.21:30 ''అవి ఏవనగా దుర్జనులు అపత్కాలమందు కాపాడబడుదురు. ఉగ్రత దినమందు వారు తోడుకొని పోబడుదురు.''

ఈ వాక్య భాగమును మానవ జ్ఞానము గ్రహించుటకు కొంత కష్టముగా ఉన్నను, విశ్వాసముద్వారా అది అంగీకరించబడి నమ్మవలసియున్నది. నేను చెప్పిన దానిని గురించి కొందరు అభ్యంతరపడుదురు ఎందుకనగా దేవునియొక్క సార్వభౌమత్వమును వారు అర్థము చేసుకొనుటలో విఫలమైరి. **దేవుడు దేవుడై** యున్నాడనే దానిని వారు గ్రహించలేరు. ఆయన దేవుడై యున్నాడు గనుక ఆయన ఆలోచనలను ఓడించలేరు, ఆయన చిత్తమునకు, ఆయన ఉద్దేశమునకు అడ్డుగా నిలువలేదు. అయితే ఆయన సర్వశక్తి గలవాడైయున్నందున, అన్నింటిని పాలించుచు, తన సృష్టి అంతటితో తన చిత్తమును నెరవేర్చుచున్నాడు. ఎందుకనగా **సమస్తమును** ఆయన యొక్క ఆహ్లాదకరమైన మంచినిబట్టి సృష్టింపబడినది. అందువలన పౌలు చెప్పినట్లు ''దేవుడు ఒక మట్టి ముద్దను తీసికొని అదే మట్టి ముద్దలో నుండి ఘనత కొరకు ఒక పాత్రను, ఘన హీనతకు మరొక పాత్రను, చేసినయెడల, ఎవరు దానిని కాదనగలరు, ఎవరు ఆయనకు విరోధముగా కేక వేయగలరు? సృష్టి యొక్క ఆధారములపై మాత్రము దీనిని చేయుటకు ఆయనకు హక్కున్నది. మనము కాదనలేము. అయినను ఆయన ఇంకనూ ముందుకు వెళ్లి రోమా 14:7-9 ప్రకారము సర్వ లోకము కొరకై యేసు చెల్లించిన వెలకు మనము రుజువుగా యున్నాము మరియు కాబట్టి ఆయన తన స్వకీయుల విషయములో ఆయనయొక్క చిత్తమును నెరవేర్చుకొనును. ''మనలో ఎవడును తన కోసమే బ్రతుకడు, ఎవడును తన కోసమే చనిపోడు. మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము, చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవు చున్నాము. కాబట్టి మనము బ్రదికినను, చనిపోయినను ప్రభువువారమై



పరిచర్యను పోగొట్టుకొనెను, మరియు తనను తాను చంపుకొనెను. **తన స్వంత చోటికి వెళ్ళిపోయెను.** అతని పేరు జీవ గ్రంథములో ఉండినది. అయితే అతని పేరు కొట్టి వేయబడినది.

ఇప్పుడు యూదాపై మనమీ తలంపును వెంబడించుటకు ముందు, మనము పాత నిబంధనకు వెళ్లి, మరియు దేవుడు అదే కార్యమును ఎక్కడ చేశాడో చూచెదము. ఆదికాండము 35:25-26, యాకోబు కుమారులు పన్నెండుగురు మరియు వారి పేర్లు ఇలా ఉన్నవి. రూబేను, షిమ్యోను, లేవి, యూదా, ఇశ్శాఖారు, మరియు జెబూలూను, యోసేపు మరియు బెన్యామీను, దాను మరియు నఫ్తాలి, గాదు మరియు ఆషేరు. ఈ పన్నెండుగురి నుండి వచ్చిన వారు ఇశ్రాయేలు పన్నెండు గోత్రములు అయితే యోసేపు పేరుపై గోత్రము లేదు. ఎందుకనగా దేవుని పూర్వ తలంపులో పదమూడు గోత్రములున్నవి. అందువలన యోసేపు ఇద్దరు కుమరులకు, పండ్రెండును పదమూడుగా చేయుగల ఘనతను ఇవ్వబడినది. బహుశా మీకిది తెలియును. లేవీయులు దేవుని యొక్క యాజకత్వము కొరకై ప్రత్యేకించవలసిన అవసరమైయున్నది. ఆ విధముగా ఇశ్రాయేలు ఐగుప్తును విడచినప్పుడు, అరణ్యములో మందసమును (గుడారము) నిచ్చెను పండ్రెండు గోత్రముల పేరుగల రూబేను, షిమ్యోను, ఇశ్శాఖారు, యూదా, జెబూలూను, బెన్యామీను, దాను, నఫ్తాని, గాదు, ఆషేరు, ఎఫ్రాయీము, మరియు మనష్షేలకు లేవీ గోత్రమను వారు వారికి పరిచారము చేయుచుండుటను మనము కనుగొనవచ్చును. రూబేను, షియ్యోను, ఇశ్శాకారు యూదా, జెబూలాను, బెంజమెను, దాను, నఫ్తాలి, గాదు, ఆశేరు, ఎఫ్రాయిము, మనష్షె. ఆ విధముగా వారి మూల పురుషుల పేర్లు సంఖ్యా: 10:11 -28 లో ఉన్నవి. అక్కడ యోసేపును గురించి గాని లేదా లేవీని గురించి గాని చెప్పినట్లు లేదు. అయితే ప్రకటన 7:4-8లో మనము చూచినట్లయిన, అక్కడ ఇలా చెప్పబడియున్నది. ''మరియు ముద్రింపబడిన వారి లెక్క చెప్పగా వింటిని. ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడిన వారు లక్ష నలువది నాలుగు వేల మంది,'' అక్కడ వారి పేర్లు ఇలా చెప్పబడినది: యూదా, రూబేను, గాదు, ఆషేరు, నఫ్తాలి, మనష్షే, షిమ్యోను, వేలీ, ఇశ్శాఖారు, బెబూలేను,

యోసేపు, బెన్యామీను, ఇక్కడ మరలా ఆ పన్నెండుగురి పేర్లలో లేవి, యేసేపు పేర్లు చేర్చబడుటను చూడగలము. అయితే దాను, ఎఫ్రాయిముల పేర్లు తప్పి పోయినవి.

ఎందులకు ఈ రెండు గోత్రములను తీసివేయబడినవనే ప్రశ్న ఇప్పుడు కలుగుచున్నది? దీనికి జవాబు ద్వితీయోపదేశకాండములో 29:16-20 ఇలా చెప్పబడియున్నది. ''మనము ఐగుప్త దేశమందు ఎట్లు నివసించితిమో, మీరు దాటి వచ్చిన జనముల మధ్య నుండి మనమెట్లు దాటి వచ్చితిమో మీరెరుగుదురు. వారి హేయ క్రియలను, కఱ్ఱతోను, రాతితోను, వెండితోను, బంగారముతోను, చేయబడిన వారి విగ్రహములను మీరు చూచితిరి గదా ఆ జనముల దేవతలను పూజించుటకు మన దేవుడైన యెహోవా యొద్ద నుండి తొలగు హృదయముగల పురుషుడేగాని, స్త్రీయేగాని, కుటుంబమేగాని, గోత్రమేగాని నేడు మీలో ఉండకుండునట్లును, మరణకరమైన దుష్కృత్యమునకు అట్టి మూలమైనది మీలో ఉండకుండునట్లును, నేను నిబంధనను మీతో చేయు చున్నాను. అట్టి పనులు చేయువాడు ఈ శాప వాక్యములను వినునప్పుడు, మద్యము చేత దప్పి తీర్చుకొనవలెనని నేను నా హృదయ కాఠిన్యమున నడచుచుండినను నాకు క్షేమము కలుగునని నేను ఆశీర్వాదమునొందెదనని, అనుకొనును, అయితే యెహోవా వానికి క్షమింపనొల్లడు; అట్టివాడు మీలో నుండిన యెడల నిశ్చయముగా యెహోవా కోపమును, ఓర్మియు ఆ మనుష్యుని మీద పొగరాజును. ఈ గ్రంథములో వ్రాయబడిన శాపములన్నియు వానికి తగులును. యెహోవా అతని పేరు ఆకాశము క్రింద నుండకుండ తుడచి వేయును.'' ఇక్కడ విగ్రహారాధనకు విరోధముగా శాపము ప్రకటించబడియున్నది, లేక ఆత్మీయ వ్యభిచారమునకు విరోధముగా శాపము ప్రకటించబడియున్నది. విగ్రహారాధనకు తిరిగిన గోత్రపు నామము కొట్టివేయబడును. మరియు చరిత్రగల ఆ రెండు గోత్రముల పేర్లును విగ్రహారాధన కారణముగా తుడిచివేయబడుటను I రాజులు 12:25-30లో కనుగొనగలము; ''తరువాత యరొబాము ఎఫ్రాయిము మన్యమందు షెకెమను పట్టణము కట్టించి అచ్చట కాపురముండి, అచ్చట నుండి బయలుదేరి



క్రియలు పుస్తకములలో వ్రాయబడినవి. వీరు దేవునికి లోబడుటలో తప్పి పోయారు, ఆత్మను పోగొట్టుకున్న వారై, వారి మధ్య అద్భుతములను సూచక క్రియలును ఉండినప్పటికిని, జీవగ్రంథము నుండి వారి పేర్లు తీసివేయబడినవి. ఈ గుంపులలో యూదా ఇస్కారియోతు వంటి ఒకనివలె వున్నటువంటి వారు వుండి ఆత్మ శూన్యులైయుండి మతవాదులుగా యుండి, వారి జీవితములో అనేక నిరూపణలను కలిగియుండి పుస్తకములలో ఉండినను **ఆయనలో** వారు ఎన్నుకొనబడలేదు. ఆ గుంపులో బిలామునంటి వారునుయున్నారు. నాల్గవదిగా మరియు చివరిగా, వీరి పేరు అసలు లేనివారును లేదా ఎన్నటికిని వ్రాయబడకుండా వున్నవారును వున్నారు. అట్టి వారిని వారు ప్రకటన 13:8 మరియు ప్రకటన 17:8లో కనబడుదురు. ''భూనివాసులందరును అనగా జగదుత్పత్తి మొదలుకొని, వధింపబడియున్న గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగమునకు నమస్కారము చేయుదురు.'' ''నీవు చూచిన ఆ మృగము ఉండెను గాని ఇప్పుడు లేదు; అయితే అది అగాధ జలములోనుండి పైకి వచ్చుటకును, నాశనమునకు పోవుటకు సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో జగదుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగ ముండెను గాని ఇప్పుడు లేదు అయితే ముందుకు వచ్చునన్న సంగతి తెలిసికొని ఆశ్చర్యపడుదురు.'' ఒక ప్రత్యేక గుంపు తన స్వంత నామమున ఎవడైతే ఒకడు వచ్చునో అతడిని వారు అంగీకరింతురని యేసు చెప్పెను. ఆ ఒకడు అంత్య క్రీస్తుగా ఉన్నాడు. దానినే ప్రకటన 13:8 మరియు 17:8లో వారిని గూర్చి ఖచ్చితముగా చెప్పబడినది. వీరు దేవునిచేత నియమింపబడిరి గాని ఎన్నుకొనబడిన వారు కాదు. ఈ గుంపులోని వారిలో ఫరో ఒకడై యున్నాడు. అతని గురించి చెప్పబడినదేమనగా, ''నేను నీయందు నా బలము చూపుటకును, నా నామము భూలోకమందంతటను ప్రచురమగుటకును, అందునిమిత్తమే నిన్ను నియమించితిని.'' రోమా 9:17 మరియు 22వ. వచనము. వీరిలో ఎవరును జీవపు వ్రాత ప్రతులలో వ్రాయబడలేదు. వారిని గురించి వ్రాసిన గ్రంథము (వ్రాతప్రతి - **Record**) లేదని నేను చెప్పుట లేదు, అయితే వారిని గురించి ఒక

పోరాడుట వలన వారి పేర్లు తీసివేయబడినవి. వీరే తప్పిపోయిన వారు. వారు అగ్ని గుండములో పడవేయబడుదురు.

ఇప్పుడు మరొక మెట్టు ముందుకు వెళ్లుదుము. అలా చేయుటకు ముందు ఇంత వరకు చూచిన దానిని పరిశీలింతుము. ఏర్పరచుకొనుటలో దేవునియొక్క ఉద్దేశ్యమున్న దానిని మనకు అన్నింటికంటే ముందుగానే నిశ్చయముగా ఎరిగి యున్నాము. అది ఆయన స్వయముగా ఆ ఉద్దేశ్యమును కలిగియుండెను. తనకొరకై ఒక వాక్య వధువుగా ఉన్న జనులను ముందుకు తెచ్చుట దేవునియొక్క చిత్తముగా లేక ఉద్దేశముగాయున్నది. **ఆయనలో** భూమికి పునాదులు వేయుటకు ముందే ఎన్నుకొనబడినది. ఆమెను ముందే ఆయన ఎరిగి, ఆయనచే ప్రేమించబడి, ఈ భూమియొక్క కాలములకు ముందే ఆమె ఎన్నుకొనబడినది. ఆమెను ముందే ఆయన రక్తము ద్వారా విమోచింపబడినదై **ఎన్నటికిని** తీర్పులోనికి రాదు కనుక ఆమె ఎన్నటికిని న్యాయ తీర్పుయందు రాదు ఎందుకనగా ఆమెయొక్క పాపము ఆరోపించబడదు. రోమా 4:8 ''ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడిన వాడు ధన్యుడు.'' అయితే ఆమె (వధువు) ఆయనతో నిశ్చయముగా తీర్పు సింహాసనమందుండును. లోకమునకు మరియు దూతలకు కూడా తీర్పు తీర్చును. జగత్తుకు పునాది వేయబడక ముందే ఆమె పేరు (ఆమెలో ఉన్న ప్రతి సభ్యుడు) గొర్రెపిల్లయొక్క జీవగ్రంథములో ఒక భాగమందు వ్రాయబడియున్నది. వారి పేర్లు కూడ జీవగ్రంథమందున్నవి. వారు రెండవ పునరుత్థానమందు వచ్చెదరు. వారు బుద్ధిలేని కన్యకలు వారు మత్తయి 25లో చెప్పబడినట్లు నీతి మంతులై యున్నారు. ఈ తరగతిలోని వారు కూడ ఆ మృగమునకు మ్రొక్కని వారుండి, అంత్య క్రీస్తు యొక్క క్రమములో జోక్యము చేసుకొనని వారుగా వుందురు. కాని వారు పెండ్లి కుమార్తెలో లేకపోయినా తమయొక్క విశ్వాసమును బట్టి చనిపోయిరి. రెండవ జన్మ కూడా వారికి లేదు. అయితే వారు రెండవ పునరుత్థానములో పైకి వచ్చి నిత్య జీవమునకు వెళ్లుదురు. మూడవదిగా అంచుల (అటు ఇటు వుండే) క్రైస్తవులు, వారెవరనగా ఐగుప్తు నుండి వెలుపలికి వచ్చిన ఇశ్రాయేలీయులవలె వీరు ఉంటారు. వీరి పేర్లు జీవగ్రంథమందున్నవి. వారి



ఇశ్రాయేలును కట్టించెను. ఈ జనులు యెరూషలేమునందున్న యెహోవా మందిరమందు బలులు అర్పించుటకు ఎక్కిపోవుచుండిన యెడల ఈ జనుల హృదయము యూదా రాజైన రెహబాము అను తమ యజమానుని తట్టు తిరుగును. అప్పుడు వారు నన్ను చంపి యూదా రాజైన రెహబాము నొద్దకు మరల చేరుదురు. రాజ్యము మరల దావీదు సంతతి వారి దగును అనియు, యరొబాము తన హృదయమందు తలంచి, ఆలోచన చేసి రెండు బంగారపు దూడలు చేయించి, జనులను పిలిచి - యెరూషలేమునకు పోవుట మీకు బహు కష్టము; ఇశ్రాయేలువారలారా, ఐగుప్తుదేశము నుండి మిమ్మును రప్పించిన మీ దేవుడు ఇవే అని చెప్పి, ఒకటి బేతేలునందును, ఒకటి దాను నందును ఉంచెను. దానువరకు ఈ రెంటిని జనులు పూజించుటవలన రాజు చేసిన కార్యము పాపమునకు కారణమాయెను.'' హోషేయ 4:17. ''ఎఫ్రాయిము విగ్రహములతో కలసికొనెను, వానిని ఆలాగుననే యుండనిమ్ము.''

ముఖ్యముగా విగ్రహారాధన యొక్క దండనగా ఆ గోత్రపు పేరును ''ఆకాశము క్రింద నుండి'' కొట్టి వేయబడుటను గుర్తించుడి. ద్వితి. 29:20. అక్కడ పరలోకములో కొట్టి వేయబడునని చెప్పబడుట లేదు గాని ''ఆకాశము క్రింద నుండి'' అని చెప్పబడినది. మరియు అది ఖచ్చితముగా అలాగే జరిగి యున్నది. ఇప్పుడు ఇశ్రాయేలు పాలస్తీనాలోకి తిరిగి వచ్చియున్నది, త్వరలో ప్రభువు వారిలో 144,000 మందిని ముద్రించును. అయితే ఆ సంఖ్యలో నుండి దాను, ఎఫ్రాయిము వదలి వేయబడుదురు.

ప్రకటన 7:4-8 మరియు ముద్రించబడిన వారి లెక్క చెప్పగా వింటిని. ఇశ్రాయేలీయు గోత్రములన్నిటిలో ముద్రింపబడిన వారు లక్ష నలువది వేల మంది. యూదా గోత్రములో ముద్రింపబడిన వారు పండ్రెండు వేల మంది, రూబేను గోత్రములో పండ్రెండు వేల మంది, గాదు గోత్రములో పండ్రెండు వేల మంది, ఆషేరు గోత్రములో పండ్రెండు వేల మంది, నఫ్తాలి గోత్రములో పండ్రెండు వేల మంది, మనష్షే గోత్రములో పన్నెండు వేల మంది, షిమ్యోను గోత్రములో పండ్రెండు వేల మంది, లేవీ గోత్రములో పండ్రెండు వేల మంది, ఇశ్శాఖారు గోత్రములో పండ్రెండు వేల మంది, జెబూలూను గోత్రములో పండ్రెండు వేల

మంది, యోసేపు గోత్రములో పండ్రెండు వేల మంది, బెన్యామీను గోత్రములో పండ్రెడు వేల మంది ముద్రించబడిరి.'' (దాను, ఎఫ్రాయిను తప్పిపోయిన దానిని చూడండి.) ఇప్పుడు దీనితో పాటుదానియేలు 12:1 చూడండి. గొప్ప శ్రమల కాలములో లేదా యాకోబు యొక్క శ్రమల కాలమందు ఈ ఒక లక్ష నలబది నాలుగువేల మంది ఆరవ ముద్రలో ముద్రింపబడుదురు. ముద్రలో ముద్రింపబడుటను వివరించుచున్నది. మరియు ఆ గొప్ప శ్రమల కాలముగా అది వున్నది. లేక యాకోబుయొక్క శ్రమగా ఉన్నది. ''ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చును. అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని యీ కాలమువరకు ఎన్నటికిని కలుగనంత ఆపద కలుగును; అయితే నీ జనులలో **గ్రంథమునందు దాఖలైన వారెవరో వారు తప్పించుకొందురు.''**

అయినను, ఈ శ్రమల కాలము తరువాత, (వెయ్యి సంవత్సరముల పరిపాలనలో) యెహెజ్కేలు 48:1-8, మరియు 22-29 వచనము వరకు చూచిన విధముగా ఆ గోత్రములు మరలా తమ స్వదేశమునకు దైవీక రీతిలో తిరిగి వచ్చుటను చూడగలము. కాని, ఎఫ్రాయిము, దాను, విగ్రహారాధనలో చేరినప్పటి నుండి, వారు మరణించిరి, ఆ గోత్రములకు ఇక ఏమియు గుర్తింపు లేదు నేను గ్రహించినదేమనగా యెరూషలేము నాశనము చేయబడినప్పటినుండి, అన్ని గోత్రముల వారి తాకీదులు లేకపోయినవి. అందువలన వారిలో ఒక్కొకరు ఏ గోత్రములో నుండి వచ్చిరో చెప్పుట కష్టము. **అయితే దేవునికి అది తెలియును.** ఇశ్రాయేలును మరలా పాలస్తీనాకు తీసుకు వచ్చిన ఆ గొప్ప దేవునికి ఏ గోత్రమునుండి ఆ నిజ ఇశ్రాయేలీయుడు వచ్చుచున్నాడని తెలియును. ఆ విధముగా ఆ 144000 మంది సమకూడుదురు గాని, దాను, ఎఫ్రాయిము గోత్రములు తప్పిపోవును.

ఇక్కడ ఇశ్రాయేలు గోత్రములున్నవి. యెహెజ్కేలు 48:1-8 మరియు 22-29 వరకు. ''గోత్రముల పేర్లు ఇవి, దానీయుల కొకభాగము. అది ఉత్తర దిక్కు సరిహద్దునుండి హమాతుకునకుపోవు మార్గము వరకు హెత్లోనునకు పోవు



వారు. వీరు పగతీర్చుకొనుట కొరకు ఎలా కేకలు వేయుచున్నారో గమనించుడి. వారు వధువులాంటి మూర్తివంతమైన వారు కారు. వధువు తన మరు చెంపను చూపుచూ, ''తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని మన్నించుమని.'' కేక వేయును. అయితే వీరు యూదులై యున్నారు. ఎందుకనగా వారు ఐదవ ముద్ర క్రిందయున్నారు. మరియు నాల్గవ ముద్రలో అన్య వధువు ''ఎత్తబడుటలో'' వెళ్లిపోయినది. అందువలన ఈ యూదులు ఆయనాత్మ ద్వారా జన్మించిన వారు కారు. యేసే మెస్సియా అని కూడా వారు నమ్ముట లేదు. అన్యుల నిమిత్తము వారు దేవునిచే గ్రుడ్డివారుగా చేయబడినందున, దేవుడు వారికి నిత్య జీవమునిచ్చెను. వారు ఆయన యొద్దకు రాకున్నను, వారికి తెలిసిన వాక్యమంతటియందును మరియు వారు, నమ్మకముగా ఉండిరి. వారు దాని నిమిత్తము మరణించిరి, హిట్లరు, స్టాలిన్ మొదలగు వారి కాలములలో వేలకొలదిగా మరణించిరి. ఇంకనూ మరణించు చున్నారు.

ఆ ఐదుగురు బుద్ధిలేని కన్యకలు వచ్చునది రెండవ పునరుత్థానముగా ఉన్నది. వారు కన్యలుగా ఉన్నారని గమనించుడి. వారికి పరిశుద్ధాత్మ లేనందున వధువులో ఉండుటకు తప్పిపోయారు. నూనెను కలిగియున్న బుద్ధిగల కన్యకలు వధువులో భాగమయ్యారు. అయితే ఈ ప్రజలు వేరుచేయబడిన వారై, దేవుడు ప్రేమించిన ప్రజలై, వాక్యమును హత్తుకొని యుండుటకు ప్రయత్నించుచు, వారికి తెలిసిన దానితో నిలచిరి. ప్రభువు యొక్క పరిచర్యలో సహాయముగా ఉన్నందున అంత్య కాలమందు వారు పైకి వచ్చెదరు. అయితే వారు ఆ వెయ్యేళ్లను తప్పిపోదురు. ఈ సత్యముల ద్వారా దీనియొక్క అతిప్రాముఖ్యతను మరియు అద్భుతములను మీరు చూడనారంభించుచు అతి ప్రాముఖ్యమైనదై, మనము తలంచిన దానికన్నను లేక విశ్వసించిన దానికన్నను ఆశ్చర్యమైనదై యున్నది.

ఈ ప్రజలందరు తమ పేర్లను జీవగ్రంథమందు కలిగియున్నారు. మరియు వారి పేర్లు నిలచియున్నవి. అయితే ఎవరి పేర్లు నిలచియుండలేదు? ఈ ప్రపంచపు విధానములను వెంబడించిన సంఘములు వధువునకు విరోధముగా

ఇప్పుడు ఇక్కడ మనము దానిని అధిక విపులముగా చూచెదము. ఇవి తీర్పు తీర్చబడి వెయ్యేండ్లపాలనలో వెళ్లు దేశములు కావు. ఎందుకనగా వారు ఆశ్రయము కల్పించి యూదులకు సహాయపడిరి. ఇది ఆ వచనముల సరాంశమునుబట్టి తేటగా ఉన్నది. ''వీరు (దుష్టులు) నిత్యమైన తీర్పుకు (అగ్ని గుండమునకు) పాత్రులు అయితే నీతిమంతులు నిత్య జీవమునకు వెళ్లుదురు.'' దుష్టులు అగ్ని గుండములో పాలు పొందుటను గురించి, రెండు తీర్పుల యొక్క వ్రాతలు ఎక్కడను లేవు. అయితే ఆ మృగమును, అబద్ధపు ప్రవక్తయు మహా శ్రమల చివరిలో తీర్పు తీర్చబడుదురు. ఇది దవళ సింహాసన తీర్పుగా ఉన్నది. గ్రంథములో వ్రాయబడిన ప్రకారము వారు తీర్పు తీర్చబడుదురు.

ఇది రెండవ పునరుత్థానమై యుండి, అయిదవ ముద్ర క్రింద వుంచబడిన ''బలిపీఠము క్రిందనున్న ఆత్మలు'' (ప్రకటన - 6:9-11) తెల్లని వస్త్రములు ఇవ్వబడినవి మరియు నిత్య జీవము ఇవ్వబడినది, లేదా ఈ తెల్లని వస్త్రముల గురించిన సంగతియే వుండదు. ''ఆయన ఐదవ ముద్రను విప్పినపుడు దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడిన వారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని. వారు - నాథా, సత్య స్వరూపి, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతి దండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలు వేసిరి. తెల్లని వస్త్రము వారిలో ప్రతివానికియ్యబడెను; మరియు - వారివలెనె చంపబడబోవు వారి సహదాసుల యొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగు వరకు ఇంక కొంచెం కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను.'' ఇప్పుడు ముఖ్యముగా దీనిని గమనించండి ఈ బలిపీఠము క్రిందనున్న వారెవ్వరునూ యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తము వారు చంపబడలేదు. ఆయన నామము నిమిత్తము స్థిరముగా నిలచి చంపబడిన అంతియపయనువానివలె వారుండ లేదు. వీరు మరలా జన్మించిన వారు కారు. అందువలన వారికి నిత్య జీవము స్వాస్థ్యము కాదు. వాక్యము నిమిత్తము నిలచినందున వారు పునరుత్థానమందు లేచిరి మరియు జీవమును పొందుకొన్నారు. ఎందుకనగా వారు వాక్యము నిమిత్తము నిలబడిన



సరిహద్దు వరకును హాసరేనాను అను దమస్కు సరిహద్దువరకును హమాతు సరిహద్దు మార్గమున తూర్పుగాను, పడమరగాను వ్యాపించు భూమి, దాను యొక్క సరిహద్దునానుకొని తూర్పు పడపరలుగా ఆషేకీయులకు ఒక భాగము. ఆషేరీయుల సరిహద్దు నానుకొని తూర్పు పడమరలుగా నఫ్తాలీయులకు ఒక భాగము. నఫ్తాలి సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా మనష్షేయులకు ఒక భాగము. మనష్షేయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా ఎఫ్రాయిమీయులకు ఒక భాగము. ఎఫ్రాయిమీయుల సరిహద్దును ఆనుకొని భూమి యుండును. రూబేనీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా యూదా వారికి ఒక భాగము.'' యూదాము సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా మీరు ప్రతిష్టించు ప్రతిష్టిత భూమియుండును. మరియు ''యూదా వారి సరిహద్దుకును బెన్యామీనీయుల సరిహద్దులకును మధ్యగానున్న లేవీయుల స్వాస్థ్యమను పట్టణమునకు ఏర్పాటైన స్థానమును ఆనుకొను భూమిలో అధిపతి భూమికిలోగా ఉన్నది అధిపతిదగును. తూర్పు నుండి పడమర వరకు కొలువగా మిగిలిన గోత్రములకు భాగములు ఏర్పాటగును. బెన్యామీనాయులకు ఒక భాగము, బెన్యామీనీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా షిమ్యోనీయులకు ఒక భాగము. షిమ్యోనీయుల సరిహద్దును అనుకొని తూర్పు పడమరలుగా ఇశ్శాఖారీయులకు ఒక భాగము. ఇశ్శాఖారీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరలుగా జెబూలూనీయులకు ఒక భాగము, జెబూలూనీయుల సరిహద్దును ఆనుకొని తూర్పు పడమరులుగా గాదీయులకు ఒక భాగము; దక్షిణ దిక్కున తామారునుండి కాదేషులోనున్న మెరీబా ఊటలవరకు నది వెంబడి మహా సముద్రము వరకు గాదీయులకు సరిహద్దు ఏర్పడును.''

మరొక వివరము మనము తెలిసికొనగలిగినదేమనగా, ఇశ్రాయేలు కనాను దేశము కొరకు ఐగుప్తును విడచు కధగా అది ఉన్నది. ఇశ్రాయేలును వెలుపలకు తీసుకొని వచ్చుటయే ఈ కాలములో దేవుని యొక్క ఉద్దేశ్యమైయున్నది మరియు వారు చివరివరకు ఆయనను ఆరాధించుటకు మరియు వారిని లోపలికి తీసికొని వచ్చెను. ఆ విధముగా వారు ఐగుప్తును విడచినప్పుడు వారందరును వధించబడిన గొఱ్ఱెపిల్లయొక్క రక్తము క్రింద వచ్చారు. వారందరు ఎర్ర

సముద్రము ద్వారా నీటి బాప్తిస్మమును పొందిరి. వారందరు ఆ శక్తి కలిగిన అద్భుతములతో సంతోషించారు, వారందరును మన్నాను భుజించారు, ఆ బండలోనిది వారందరు త్రాగారు, బాహ్య ఆశీర్వచనములను మరియు ప్రత్యక్షతలకు సంధించినంత వరకు వారందరును సమానముగాను, ఒకే విధముగాను వీటిల్లో పాలు పొందుకొనిరి. అయితే వారు మోయాబుకు వచ్చినప్పుడు, బయల్పెయోరు పండుగలో పాలుపొందుకొనినందున వారందరు మరణించిరి. అరణ్యములో వారి శవములు రాలిపోయినవి. ఎందుకనగా అక్కడే వారు దేవుని యొక్క వాక్యమును తిరస్కరించి మరియు దాని (వాక్యము) నుండి మళ్ళిరి. దీనినే హెబ్రీ 6:1-9 పలుకుచున్నది, అది అతి జాగ్రత్తతో పెర్గమము కాలమందు తీసుకురాబడినది. మీరు వాక్యములో ఏదో ఒక భాగమును గైకొని వెళ్ళలేరు. మీరు వాక్యమంతటిని గైకొనవలసియున్నది. అనేకులు దేవుని కార్యములలో నూటికి నూరుపాళ్లు నిమగ్నులైనట్లు కనబడెదరు. వారు యూదా (ఇశ్కారి యోతు) వలె ఉన్నారు. యేసు తప్ప మరెవ్వరూ ఆ యూదా ఎటువంటి వాడని ఎరుగరు. కావున ఒక దినము వచ్చినపుడు ఇశ్రాయేలీయులు బయల్పెయోరు యొద్ద ఏమి చేసినారో దానినే యూదా కూడా చేసెను. కారు ద్రాక్షావల్లి సమూహములో చేరుటకు అతడు నిశ్చయించుకొనెను. ఆర్థిక సంబంధముగాను, దేవుని వాక్యమునకు విరుద్ధమైన రాజకీయ సంస్థతోను, అంత్య క్రీస్తు యొక్క మత సంబంధములలోను ప్రవేశించి మరియు అతడు వారితో చేతులు కలిపెను. అతడు బుద్ధిహీనుడై యున్నాడు! ఆ మిగిలిన పదకొండుగురు అలా కాదు. వారా విధముగా కాలేరు, ఎందుకనగా, వారు ఏర్పరచుకొనబడిన వారు. అందువలన యూదా విడచి వెళ్లి ప్రభువుని పట్టి ఇవ్వగా, అతని పేరు జీవ గ్రంథమునుండి కొట్టి వేయబడినది. (ప్రకటన 22:19)

ఇప్పుడు మీరు దీనిని గమనించియుందురని నమ్ముచున్నాను, అదేమనగా ఎవరి పేర్లు జీవ గ్రంథమందు వ్రాయబడియున్నవో వారు ఆనాటి మతక్రమములో ఒక భాగమై వారు నిజ దేవునిని మధ్యముగా కలిగియుండి చూట్టూ చేరి మరియు ఆయనను ఆరాధించిరి, అయినప్పటికిని వారు సత్యాను (వాక్యము) సారముగా ఆరాధన చేసియుండక పోవచ్చును. యూదావలె వారు మార్గమంతయు వెళ్ళిన వారుకారు. యూదా దేవునిచే ఎలా ఎన్నుకోబడెనో చూడండి.



ఇంకనూ విశదీకరించుటకు, మత్తయి 25:31-46లోని మాటలను ప్రత్యేకముగా గమనించుడి. అక్కడ ఆ కాపరి మాట రూపకముగా గొఱ్ఱెలను, మేకల నుండి వేరు చేయుట లేదు. అయితే కాపరి గొఱ్ఱెలను మేకల నుండి వేరు చేయునట్లుగా అది ఉన్నది. ఈ ప్రత్యక్షత కాల పరిధిలోని గొర్రెలుగా ఇవి లేవు (ధవళ సింహాసన తీర్పులో). గొఱ్ఱెలు ఆయన అధీనములో ఉండును, అవి ఆయన స్వరమును (వాక్యమును) వినును. మరియు అవి ఆయనను వెంబండించును. **వారు ముందుగానే నిత్య జీవమును పొందినందున తీర్పు లోనికి రారు.** అయితే వీరు నిత్య జీవము కలిగిన వారు కారు. అందువలన వారు తీర్పులో ఉన్నారు. వారు **నిత్యజీవములోకి, ప్రవేశించుటకు అనుమతించబడిరి.** వారు ఏ ఆధారములపై నిత్య జీవములో ప్రవేశించుటకు అనుమతించబడిరి. కాని వారు ఏ ఆధారములపై నిత్య జీవములో ప్రవేశించెదరు? నిశ్చయముగా వధువువలె ముందుగా ఆయన జీవమును పొందియుండుట వలన కాదు. కాని వారు వారి సహోదరుల యందు దయ కలిగియున్నందున దానిని వారు పొందుచున్నారు. వారు ఆయన సహోదరులు కారు. అలాగైతే అది వారు యేసుతో సహవారసు లగుదురు. వారు దేనికిని సహవారసులు కారు గాని జీవమున్నది. వారికి ఆయనతో సింహాసనము, మొదలగునవి వాటితో పాలు లేదు. **తప్పకుండా వారి పేర్లు జీవగ్రంథమందు ఉండియుండును, మరియు అవి తొలగించబడ లేదు.** దేవుని యొక్క ప్రజల పట్ల వారు ఇప్పుడు ప్రేమను చూపించినందువలననే వారు గుర్తించబడిరి మరియు రక్షించబడిరి. ఈ రక్షించబడిన వారు దేవుని పిల్లలకు సహాయపడిరనుటలో సందేహము లేదు. బహుశా నికోదేమువలె, గమలియేలువలె, దేవుని పిల్లల శ్రమల కాలములో వారి కొరకు వీరు నిలచారు.

ఇది ''పునరుద్ధరణను'' రుచి చూచునట్లున్నది, ఇప్పుడు జాగ్రత్తగా గమనించండి, దుష్టులు పునరుద్ధరించబడుట లేదు, కాని వారు అగ్నిగుండములో త్రోసివేయబడిరి. నశించిపోయిన వారియొక్క అనేక పేర్లు కూడ జీవగ్రంథమందు కలవు; కాని వారి దినములలో ప్రత్యక్షపరచబడిన (జీవించు పత్రికలుగా) వాక్యముగాయున్న దేవుని యొక్క ప్రజలను గౌరవించుటయందు వారు తప్పి పోయినందువలన వారి పేర్లు తుడిచివేయబడినవి.

అక్కడ ఉంచుచు, కొందరు సాధారణ పునరుద్ధానమునకు ముందు గాని, లేక ఆ తరువాత గాని నిత్య జీవమును పొందుదురు అని చెప్పుచున్నాడు. పౌలు కూడ ఈ సత్యమును విడిచిపెట్టక, ఇంకనూ విశదీకరణముగా ఫిలిప్పి 3:12 ''ఏ విధముచేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని'', అనుచున్నాడు. ఇప్పుడు ఈ వివరణము ఎంతో వింతగా ఉన్నది.మనము కోరు కున్నను, కోరుకోపోయినప్పటికిని మనమందరము ఒక పునరుత్థానములో ఉందుమని ఎరిగియున్నాము. అందరు పునరుత్థానులగుదురు. అందువలన పౌలు దానిని నొక్కి చెప్పుచు, ''ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుద్ధానము కలుగవలెను'' అని వ్రాయుచున్నాడు. దాని సత్యమేదనగా, ఆయన దానిని అలా చెప్పుట లేదు. బాహ్యముగా చదువబడినదేమనగా ''ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు ''వెలుపలి పునరుద్ధానము కలుగ వలెను.'' అని చెప్పుచున్నాడు. ఇది సాధారణమైన లేక రెండవ పునరుత్థానము కాదు. అయితే మొదటి పునరుత్థానమును పొందుటయైయున్నది, దానిని గురించి చెప్పబడినదేమనగా, మొదటి పునరుత్థానమునందు పాలుపొందినవాడు ధన్యుడు మరియు పరిశుద్ధుడు. అటువంటి వారిపై రెండవ మరణమునకు అధికార ముండదు. వారు దేవునికి, క్రీస్తుకును యాజకులైయుందురు క్రీస్తుతో వెయ్యి సంవత్సరములు పరిపాలన చేయుదురు.'' ఈ మొదటి పునరుద్ధానమునకు రెండవ మరణముతో ఏ సంబంధము లేదు. ఆ వెయ్యి సంవత్సరముల ముగింపులో. మృతులలో **మిగిలిన వారందరూ** మరల బ్రదికెదరు. ఆ దినమున వీరిలో కొందరు నిత్యజీవమును పొందుకొనెదరు మరికొందరు రెండవ మరణమునకు పట్టబడు దురు. రెండవ పునరుత్థానములో యుండి జీవమును పొందువారెవరా అని మనము ఊహించనవసరము లేదు. మనకు చెప్పబడినదేమనగా వారు మంచిగా, దయగా 'సహోదరులతో ఉన్నందున,' అది వారికివ్వబడినది. తిరిగి లేచియు, అగ్నిగుండము లోనికి విసరివేయబడిన వారు ''సహోదరుల'' పట్ల కఠినముగా ప్రవర్తించినందువలననే వారికి ఆ విధముగా చేయబడినది. ఇది దేవుని వాక్యమై యున్నందున, మనము దీనిని అంగీకరించుదుము. ఇక్కడ వాదమనునది లేదు, అది నిజ కార్యమును ఎత్తి చెప్పుటయైయున్నది.



అతడు సత్యమునందు బోధించబడెను. ఆ మర్మముల జ్ఞానములో భాగస్థుడై యుండెను. అతడు అనుమతించబడిన శక్తిగల పరిచర్యను అతనిలో కలిగి యుండెను. మరియు అతడు రోగులను స్వస్థపరచెను. మరియు యేసు నామములో దయ్యములను వెళ్లగొట్టెను. అయితే కనబరచుకోవలసిన దినము వచ్చినప్పుడు, అతడు బంగారమునకును, రాజకీయ అధికారమునకును అమ్ముడు పోయెను. అతడు దేవుని ఆత్మను పొందుటకు పెంతెకోస్తు వరకు వెళ్ళలేదు. అతడు ఆత్మహీనుడాయెను. ఇందులో ఏమీ పొరపాటులేదు; క్రీస్తుయొక్క శరీరములోని పరిశుద్ధాత్మద్వారా ఒక వ్యక్తి నిజ బాప్తిస్మమును పొందినపుడు ఆత్మయొక్క సంపూర్ణతతో అతడి మార్గమందంతటను వాక్యమందే యుండును. అదియే **పరిశుద్ధాత్మ**యొక్క బాప్తిస్మము పొందియుండుటకు ఆధారమై (సాక్ష్యమై) యున్నది. యూదా తప్పిపోయెను. అనేకమంది సరిగ్గా అక్కడే తప్పిపోవు చున్నారు. మరియు వారు వాక్యములో కనసాగిపోకుండా తప్పిపోయినపుడు వారి పేర్లు జీవగ్రంథము నుండి తీసివేయబడును.

ఇంకనూ ముందు వివరణకు అనగా ఈ జీవగ్రంథమందు పేర్లు తీసి వేయుటను గురించి మోషే దినములలో వున్న ఇశ్రాయేలు వైపునకు మన తలంపులను పొడిగించవలసి యున్నది. నిర్గమ 32:30-34. ''మరునాడు మోషే ప్రజలతో - మీరు గొప్ప పాపము చేసితిరి, గనుక యెహోవా యొద్దకు కొండ ఎక్కి వెళ్లెదను; ఒకవేళ మీ పాపమునకు ప్రాయశ్చిత్తము చేయగలనేమో అనెను. అప్పుడు మోషే యెహోవా యొద్దకు తిరిగి వెళ్లి - అయ్యో యీ ప్రజలు గొప్ప పాపము చేసిరి; వారు బంగారు దేవతను తమ కొరకు చేసికొనిరి. అయ్యో నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములోనుండి నాపేరు తుడచివేయుమని బతిమాలుకొనుచున్నాననెను అందుకు యెహోవా - యెవడు నా యెదుట పాపము చేసెనో వానిని నా గ్రంథములో నుండి తుడిచి వేయుదుము. కాబట్టి, నీవు వెళ్ళి నేను నీతో చెప్పిన స్థలమునకు జనులను నడిపించుము. ఇదిగో నా దూత నీకు ముందుగా

వెళ్ళును. నేను వచ్చు దినమున వారి పాపమును వారి మీదికి రప్పించెదనని మోషేతో చెప్పెను. కాలమునకు ముందే పేర్లు జీవగ్రంథములో నుండి తుడిచి వేయబడుట జరుగునని సాక్ష్యము కంటె అధికమైనదిగా ఇది అర్థమగుచున్నది. నడిపించుము. ఇక అలస్యముండదు. ఇక్కడ ముఖ్యముగా విగ్రహారాధన నిమిత్తము దాను, ఎఫ్రాయిము, బంగారు దూడలను ఆరాధించుట ద్వారా తమ గోత్రముల హక్కులను పోగొట్టుకొనిరి. విగ్రహములను ఆరాధించు వారి అందరి పేర్లు జీవగ్రంథము నుండి తీసివేయబడును.

ఇశ్రాయేలీయులు అగ్ని స్తంభములో వుండిన దేవుని యొక్క నాయకత్వమును నిరాకరించినపుడు, మరియు బంగారు దూడలను ఆరాధించుటకు వారు మరల తిరిగినపుడు, వారి పేర్లు జీవ గ్రంథములోనుండి తొలగించబడెను. నిర్గమ కాండము 32:33 (నాకు విరోధముగా ఎవరైతే పాపము చేసిరో వారి పేర్లనే నా గ్రంథము నుండి తుడిచి వేయుదును). విగ్రహారాధన వైపుకు మళ్ళుటకే జీవ గ్రంథము నుండి పేర్లు తొలగించునంతటి అపరాధమైతే, మరి యేసుక్రీస్తును మెస్సీయగా నిరాకరించినందున ఇశ్రాయేలీయులకు నిశ్చయముగా కఠినమైన అపరాధమును చెల్లించవలసియున్నది. ఇది ఖచ్చితముగా నిజము. కీర్తనలు 69లో, యేసుయొక్క దీనత్వమును చూపుచూ ఆ వచనములో (కీర్తనలు 69:21-28) ఇలా చెప్పబడినది. ''వారు చేదును నాకు ఆహారముగా పెట్టిరి. నాకు దప్పియైనప్పుడు చిరకను త్రాగనిచ్చిరి. వారి భోజనము వారికి ఉరిగా ఉండును గాక. వారు నిర్భయులై యున్నప్పుడు అది వారికి ఉరిగా ఉండును గాక. వారు చూడక పోవునట్లు వారి కన్నులు చీకటికమ్మును గాక. వారి నడుములకు ఎడతెగని వణకు పుట్టించుము. వారి మీద నీ ఉగ్రత కుమ్మరించుము. నీ కోపాగ్ని వారిని పట్టుకొనును గాక. వారి పాలెము పాడవును గాక. వారి గుడారములలో ఎవడును ఉండకపోవును గాక. వారు నీవు మొత్తిన వానిని తరుముచున్నారు. నీవు గాయపరచిన వారి వేదనను వివరించుచున్నారు. దోషము మీద దోషము వారికి తగులనిమ్ము. నీ నీతి వారికి అందనీయకుము. జీవగ్రంథములో నుండి వారి పేరును తుడుపు పెట్టుము. నీతిమంతుల పట్టీలో వారి పేర్లు వ్రాయకుము.''



యున్నాడు). ఇక్కడ జాగ్రత్తగా గమనించండి, యేసు తన తలంపునందు, ఒక పునరుద్ధానమందు నిర్ణయించిన కొందరు నిత్య జీవమును పొందెదరని తలంచెను. వారు ఒక ప్రత్యేక పునరుద్ధానములో నిత్య జీవమును పొందుదురు. వారు పునరుద్ధానమందే దానిని పొందుదురు. **పూర్వమే వధువులో ఒక సభ్యునివై దానిని పొందుట కాదు.** యోహాను 5:28-29 ''దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలోనున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసిన వారు జీవ పునరుద్ధానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.'' ఇప్పుడు మనకందరికి తెలిసియున్న ప్రకారము యోహాను. 5:28-29 **''ఎత్తబడుట'' (Rapture) కాదు.** క్రీస్తునందు మృతులైన వారు మొదట లేచెదరు, ఆ కాలములో జీవించుచున్న వధువు భూమిపై ఇంకనూ నిలచి ఉండును. I థెస్స, 4:16-17, ''ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును; క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు, ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము.'' అయితే యోహాను 5:28-29 చెప్పునదేమగా, ఆ కాలమున సమాధులలో నున్న వారందరు వచ్చెదరని చెప్పబడియున్నది. ఈ పునరుద్ధానమునే ప్రకటన 20:11-15 చెప్పుచున్నది. అక్కడ **మృతులు ప్రభువు ఎదుట తేబడి వారి క్రియల చొప్పున తీర్పు తీర్చబడుదురని** చెప్పబడియున్నది. మరియు జీవగ్రంథమందు పేర్లు లేని వారు అగ్నిగుండములో పడవేయబడుదురు.

ఇప్పుడు వచ్చుచున్న ప్రశ్న ఏదనగా, తీర్పు యొద్ద వారికి నిత్య జీవము ఎందు కియ్యబడవలెను. క్రీస్తు ఆత్మ లేనివాడు నశించునని ఇంచుమించు పత్రికలన్నియూ విశదీకరించుచున్నవి కదా! అది ఆ విధముగా కనబడినను, యేసు మాటలను మనము తీసివేయకూడదు. ఆయన ఆ మాటలను విషయసూచికగా

ఈ జీవన సంబంధమైన సంగతులను గూర్చి ముఖ్యముగా తీర్పు తీర్చవచ్చును గదా? ప్రకటన 3:21 ''నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమునందు కూర్చుండియున్న ప్రకారము జయించు వానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.'' చూడండి, వధువు ఆయనతో సింహాసనమందున్నది. ఆమె లోకమునకు తీర్పు తీర్చవలసియున్నందున, తీర్పునందు ఆమె ఆయనతో కూర్చొని యున్నది. దానినే ఖచ్చితముగా దానియేలు చూచాడు. దానియేలు 7:9-10 ''ఇంక సింహాసనములను వేయుట చూచితిని; మహా వృద్ధుడొకడు కూర్చుండెను. ఆయన వస్త్రము హిమమువలె ధవళముగాను, ఆయన తల వెండ్రుకలు శుద్ధమైన గొఱ్ఱె బొచ్చువలె తెల్లగా ఉండెను. ఆయన సింహాసనము అగ్ని జ్వాలలవలె మండుచుండెను. దాని చక్రములు అగ్నివలె ఉండెను. అగ్నివంటి ప్రవాహము ఆయనయొద్ద నుండి ప్రవహించుచుండెను. వేవేలకొలది ఆయన పరిచారకు లుండిరి; కోట్లకొలది మనుష్యులు ఆయన యెదుట నిలచిరి, తీర్పు తీర్చుటకై గ్రంథములు తెరువబడెను.'' చూడండి. అదే సన్నివేశము. వేవేలకొలదిగా ఆయన యొక్క పెండ్లి కుమార్తెగాయుండి పరిచారము చేయుచున్నది. ఎందుకనగా భార్య తప్ప భర్తకు పరిచారము చేయువారెవరు?

ఇప్పుడీ ప్రశ్న వచ్చుచున్నది. అదేమనగా ఈ నీతిమంతులు ఎందుకు తీర్పులో ఉన్నారు? వారు వచ్చుటకు వేరు స్థలము లేదు, ఎందుకనగా రెండు పునరుత్థానములున్నవి. మరియు వారు ఆ మొదటి పునరుత్థానమునకు అర్హులు కానందున వారు తీర్పు ద్వారా వచ్చు రెండవ పునరుత్థానము ద్వారా రావలసి యున్నది. మొదటి పునరుత్థానమునకు అర్హులైన వారు (వధువు) తీర్పు నందుండరు. యోహాను 5:24. ''నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము *గలవాడు;* వాడు తీర్పు లోనికి రాక మరణములో నుండి జీవములోనికి (నిరంతరముగా) దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాము.'' (నిత్య జీవముగలవాడై అనగా ఆ విశ్వాసి ముందుగానే నిత్య జీవము పొందినవాడై ఇప్పుడు 0తన స్వాస్థ్యమందు ఉన్నవాడై



యూదులు యేసును నిరాకరించినప్పుడు, దేవుడు వారి యొద్ద నుండి అక్షరాలా అన్యుల వైపుకు తిరిగెను. అపో. కార్య. 13:46-48. ''అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి. దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే; అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్య జీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు. గనుక ఇదిగో మేము అన్య జనుల యొద్దకు వెళ్లుచున్నాము; ఏలయనగా - భూదిగంతముల వరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్య జనులకు వెలుగుగా ఉంచియున్నాను అని ప్రభువు మాకాజ్ఞాపించెననిరి. అన్య జనులు ఆ మాట విని సంతోషించి దేవుని వాక్యమును మహిమపరచిరి, మరియు నిత్య జీవమునకు నిర్ణయించబడిన వారందరు విశ్వసించిరి.''

ఈ వివరణ ఇశ్రాయేలీయుల మిగిలిన వారి గోత్రముల పేర్లు జీవ గ్రంథములో మిగిలియుండవను తలంపు కాదు. ఏర్పరచుకొనుట అను నియమము ద్వారా అన్య సంఘ కాలములో నుండి వీరిలో అనేకులు (అయితే సమూహములుగా కాదు) మరియు యేసు క్రీస్తు శరీరములోనికి వచ్చుట ద్వారా, వారి పేర్లు నిజముగా జీవగ్రంథమందున్నవని చూపు చున్నారు. మరియు, దానిని మనము చూచునట్లు 5వ ముద్ర ప్రకారము, హత సాక్ష్యులై సమూహములకొలదిగా నున్న యూదులకు ప్రభువుద్వారా తెల్లని వస్త్రములను మరియు నిత్య జీవమును ఇవ్వబడెను. మరియు ఆయన రాక సమయములో లక్ష నలుబది నాలుగు వేల మంది ముద్రించి యుండుటచే, వారి పేర్లు కొట్టివేయబడ లేదని నిరూపణ అగుచున్నది. కీర్తనలు 69లో కూడ అది ఖచ్చితముగా చూపబడు చున్నది. దుష్టులు లేక అనీతిమంతులు క్రీస్తును నిరాకరించుదురు. మరియు ఆయన ప్రజలను నాశనము చేయు వారి పేర్లు తీసివేయబడును.

అధికులైన ఇశ్రాయేలీయులు (దేవునిచే ఎన్నుకొనబడిన ప్రజలు) యేసును నిరాకరించుటవలన జీవగ్రంథము నుండి తమ హక్కులను పోగొట్టుకొనిరి, కావున, దేవుని యొక్క వాక్యమును నిరాకరించుటచే, దాని ఫలితముగా అన్య సంఘంలో కూడా అధిక భాగము శిక్షకు గురియై జీవ గ్రంథములో నుండి వారి పేర్లు తీసివేయ

బడును మరియు ప్రపంచ సంఘ సమితి ఉద్యమములో పాలుపొందెదరు; అది మృగము యొక్క ప్రతిమమై యున్నది.

ఇక్కడ ఇంకొక విషయము చూడవలసియున్నది. ఆ దవళ సింహాసన తీర్పులో అక్కడ ప్రజలను వేరు చేయుట జరుగును. జీవ గ్రంథము తెరువ బడును. మరియు మరియొక గ్రంథము కూడ తెరువబడును. మత్తయి **25:31-46** ''తన మహిమతో మనుష్య కుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయ బడుదురు. గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి, తనకు కుడి వైపున గొఱ్ఱెలను, ఎడమ వైపున మేకలను నిలువ బెట్టును. అప్పుడు రాజు తన కుడి వైపున ఉన్నవారిని చూచి - నా తండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి. దప్పిగొంటిని, నాకు దాహము తీర్చితిరి, పరదేశినై యుంటిని, నన్ను చేర్చుకొంటిరి. దిగంబరినై యుంటిని నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని నన్ను చూడ వచ్చితిరి; చెరసాలలో ఉంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు - ప్రభువా, యెప్పుడు నీవు ఆకలిగొని యుండుట చూచి నీకాహారమిచ్చితిమి? నీవు దప్పిగొని యుండుట చూచి యెప్పుడు దాహము తీర్చితిమి? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటిమి? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితిమి? ఎప్పుడు రోగివై యుండుటయైనను, చెరసాలలో ఉండుటయైనను చూచి నీ యొద్దకు వచ్చితిమని ఆయనను అడిగెదరు. అందుకు రాజు, మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పచున్నానని వారితో అనును. అప్పుడాయన యెడమ వైపున ఉండు వారిని చూచి, శపించబడిన వారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్ని లోనికి పోవుడి. నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టలేదు; దప్పిగొంటిని, మీరు నాకు



దాహమీయ్యలేదు; పరదేశినైయుంటిని. మీరు నన్ను చేర్చుకోలేదు, దిగంబరినై యుంటిని. మీరు నాకు బట్టలియ్యలేదు. రోగినై చెరసాలలో ఉంటిని, మీరు నన్ను చూడరాలేదని చెప్పును. అందుకకు వారును - ప్రభువా, మేమెప్పుడు నీవు ఆకలిగొని యుండుటయైనను, దప్పిగొని యుండుటయైనను, పరదేశివై యుండుటయైనను, దిగంబరివై యుండుటయైనను, రోగివైయుండుట యైనను, చెరసాలలో యుండుటయైనను చూచి నీకు ఉపచారము చేయకపోతిమని అయనను అడిగెదరు. అందుకాయన - మిక్కిలి అల్పులైన వీరిలో ఒకనికైనను మీరు ఈలాగు చేయలేదు. గనుక నాకు చేయలేదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనును. వీరు నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు.''

ప్రకటన 20:11-5 ''మరియు ధవళమైన మహా సింహాసనమును దాని యందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను. వాటికి నిలువ చోటు కనబడకపోయెను. మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను, జీవ గ్రంథము వేరొక గ్రంథము విప్పబడెను, ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పుపొందిరి. సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను మరణమును పాతాళ లోకమును వాటి వశమున నున్న మృతులనప్పగించెను, వారిలో ప్రతివాడు తన క్రియలచొప్పన తీర్పు పొందెను. మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయ బడెను, ఈ అగ్ని గుండము రెండవ మరణము. ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్లు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను.'' అక్కడ నీతిమంతులు, అనీతిమంతులు ఇరువురును తీర్పులో ఉన్నారు. అక్కడ అలా చెప్పబడినది. **ఈ నీతిమంతులు పెండ్లి కుమార్తె కాదు. ఎందుకనగా తీర్పులో వధువు ఆయనతో కూర్చొని యుండును** I కొరింధి 6:2-3. ''పరిశుద్ధులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగురా? మీవలన లోకమునకు తీర్పు జరగవలసియుండగా, మిక్కిలి అల్పమైన సంగతులను గూర్చి తీర్పు తీర్చుటకు మీకు యోగ్యత లేదా? మనము దేవదూతలకు తీర్పు తీర్చుదుమని యెరుగరా?